www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 02 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 273 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్

- కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం
- ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మోడీ



2 లో..

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ వెబ్ సైట్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1: తెలంగాణ రాష్ట్ర పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సంబంధించి వెబ్‌సైట్ https://yipschool.in ను రాష్ట్ర ముఖ్యమంత్రి

2 లో..




## రాష్ట్రంలో ఐటిఐ లను ఏటీసీలుగా అభివృద్ధి

- సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

## మహిళా దినోత్సవ నిర్వహణ పై సమీక్ష చేసిన మంత్రి సీతక్క



2 లో..

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1: అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణపై సచివాలయంలో శనివారం నాడు మంత్రి సీతక్క అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు,

## మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు

8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్

2 లో..

### ఇసుక తో పాటు ఇతర అక్రమ తవ్వకాలపై
# ఉక్కు పాదం

- సీఎం రేవంత్ రెడ్డి

- ఐ సీసీసీ లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం
- సమీక్ష లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1: ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని చెప్పారు.గనుల శాఖపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎం రేవంత్ రెడ్డి కి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు

2 లో..

## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వ్యాఖ్యలు




హైదరాబాద్,మార్చి1( వెలుతురు): త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు

2 లో..

## రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



హైదరాబాద్,మార్చి1( వెలుతురు): ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై

2 లో..

## ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం లెఫ్ట్ బాక్ కెనాల్) ఘటన స్థలాన్ని పరిశీలించిన బిజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



వెలుతురు హైదరాబాద్ మార్చి 01: శ్రీశైలం లెఫ్ట్ బాక్ కెనాల్ ఎస్ ఎల్ బి సి టన్నెల్ ను బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. గత వారం రోజుల కిందట ఎస్ ఎల్ బి సి లో చిక్కుకొని మరణించిన కార్మికుల మృతులపట్ల సంతాపం ప్రకటించారు. ఈ కార్మికుల మృతికి రాష్ట్ర ప్రభుత్వం

2 లో..

## టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ "పరీక్ష"

- రంజాన్ కోసం ఇష్టమొచ్చినట్లుగా పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?
- ఒక వర్గం కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురిచేయడమేంది?
- ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం?
- తక్షణమే టెన్త్ పరీక్షల టైం టేబుల్ మార్చండి...
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

హైదరాబాద్ వెలుతురు మార్చి 01: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను



2 లో..




*శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొలిక్కి వచ్చేలా లేదు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు కలబడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ మొదటి వారంలో సాగర్ డ్యామ్‌పై ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య ఇరిగేషన్ అధికారులు బాహాబాహీని తిలకించారు. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నారు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. నదీ జలాల వివాదాలు.. ఏ రాష్ట్రానికీ కొత్త కాదు. ఏ నదికీ లేనివీ కావు. కావేరీ, నర్మద, మహానది, పెరియార్, మహాదాయి ఇలా వివాదాల్లో చిక్కుకున్న నదుల జాబితా చాంతాడంత. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాల నీటివాటాల గొడవ చాలా ప్రత్యేకం.*

# పదేళ్లయినా కొలిక్కిరాని పంచాయితీ

- నీటి వాటాలు తేల్చుకోవడంలో విఫలం
- ఇరు రాష్ట్రాల మధ్య కుదరని ఏకాభిప్రాయం
- శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం పోటీ

శ్రీశైలం,మార్చి1( వెలుతురు): రెండు రాష్ట్రాలకూ జీవనాధారమైన కృష్ణ, గోదావరి జలాల వివాదం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పెద్ద సమస్యలా మారింది. పాక్, భారత్ కన్నా తీవ్రంగా చూడడం సరికాదు. మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదిరింది. పరిష్కారం కోసం రెండుసార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ సమావేశాల్లో వాడీవేడి చర్చలు సాగాయి. నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు. ఒక శాశ్వత పరిష్కారం వారు చూపలేక పోయారు. చంద్రబాబు, రేవంత్ సన్నిహితులే అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. అంటే ఎవరి పట్టువారిదే.

3 లో..

శనివారం రోజున హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో గల నీరా కేఫులో వివిధ గౌడ, కల్లుగీత సంఘాల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అయిలి వెంకన్న గౌడ్.

హైదరాబాద్ వెలుతురు మార్చి 01:





## నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు

- వైకాపా వలలో పడితే అంతే సంగతులు
- కార్యకర్తలకు సిఎం చంద్రబాబు హెచ్చరిక



చిత్తూరు,మార్చి1( వెలుతురు): నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు అంటూ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. పదవులు మిమ్మల్ని వెతుక్కుంటూ రావాలి అంటే మీరు ప్రజలతో ఉండాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్ గా గాని ఇన్ డైరెక్ట్ గా గాని పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అని

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ వెబ్ సైట్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC)లో పోలీస్ స్కూల్ వెబ్‌సైట్‌తో పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్‌ను విడుదలచేశారు. 2025–26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో పిల్లలకు స్కూల్ యూనిఫామ్‌తో పాటు ఇతర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్‌ను కూడా దేశానికి ఒక రోల్ మాడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలని, క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అడ్మిషన్లలో పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ,అదనపు డీజీపీ (ఆపరేషన్స్) స్టీఫెన్ రవీంద్ర గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల కోసం అంతర్జాతీయ స్థాయి స్కూల్ నిర్మాణం కోసం గత ఏడాది అక్టోబర్ 21 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు.

## రాష్ట్రంలో ఐటిఐ లను ఏటీసీలుగా అభివృద్ధి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**

రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (ITI) ను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు (ATC) గా తీర్చిదిద్దుతున్న పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడేషన్ పనులపై ముఖ్యమంత్రి కార్మిక శాఖ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న ఏటీసీలు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తప్పనిసరిగా ఒకటి ఉండేలా చూడాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని చేయాలని, ఐటీఐలు లేని కేంద్రాల్లో కొత్తగా ఏటీసీలను ఏర్పాటు చేయాలని చెప్పారు.నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏటీసీల్లో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు వివరించగా, సిబ్బంది నియామకాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులను వెంటనే అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.అలాగే గిగ్, ఫ్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ విషయంలో పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు

**హైదరాబాద్,మార్చి1( వెలుతురు):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు.

## ఇసుక తో పాటు ఇతర అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం

చేశారు.ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు, పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టే సంస్థలకు అవసరమైన ఇసుకను తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (%ు+వీణజ%) నుంచే సరఫరా చేసేలా చూడాలన్నారు.సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే వినియోగదారులు అక్రమంగా సరఫరా చేసే వారిపై ఆధారపడరని అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నఖనిజాల మైనర్ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనీల్ ,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్

**న్యూఢిల్లీ,మార్చి1( వెలుతురు):**

ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్–2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో–హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిఎ÷–లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.÷ూరతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మి÷–లలెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు. ÷ుయోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

## ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం లెఫ్ట్ బాక్ కెనాల్) ఘటన స్థలాన్ని పరిశీలించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి..)

కారణమని అన్నారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ హత్యే అని మండిపడ్డారు. ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా సిఎం రేవంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో ఘటన స్థలాన్ని పరిశీలించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మంత్రులు సైతం విహార యాత్రకు వచ్చినట్లు వచ్చి వెళ్ళడం సరికాదన్నారు. ప్రభుత్వం ముందుచూపు లేకుండా అనాలోచితంగా వ్యవహరించడం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, హరీష్ బాబు, ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డితో పాటు రాష్ట్ర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ "పరీక్ష"

(మొదటి పేజీ తరువాయి..)

ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా? తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్ కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్ కు బహుమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. శివరాత్రి పండుగ సందర్భంగా హిందువులంతా ఉపవాసం, జాగరణ చేస్తారు. మరుసటి విశ్రాంతి తీసుకుంటారు. కనీసం అప్షనల్ హాలీడే కూడా ఇవ్వలేదు. పైగా హిందూ పండుగల సమయంలో నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని కోరుతున్నాం.

# విలువల రాజకీయం పవన్ కళ్యాణ్ లక్ష్యం

- 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్




**అమరావతి,మార్చి1( వెలుతురు):**

ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్రానికి భవిష్యత్ అని ప్రజలు అనుకునే విధంగా సభ నిర్వహించాలి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారు.. పవన్ వస్తున్నారంటే జనాలను తరలించాల్సిన అవసరం లేదు.. జనసేనలో చాలా మంది పదవులు కోసం ఆశిస్తున్నారు.. పదవులు కోసమే ప్రయాణం చేయకూడదు అని మంత్రి మనోహర్ సూచించారు.ఇక, జనసేన తరపున ఇంత మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలుగా ఉంటారని అనుకోలేదు అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పండగ వాతావరణంలో గర్వంగా సభ జరుపుకోవాలి.. పవన్ డిప్యూటీ సీఎం హోదాలో నిర్వహిస్తున్న సభను సక్సెస్ చేయాలి అని సూచించారు. అలాగే, అధికారం దుర్వినియోగం చేసి వ్యవస్థలను వారి స్వార్థం కోసం వాడుకున్న వాళ్ళని చట్టం శిక్షిస్తుందన్నారు. మంత్రి క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడ్డ వారు ఇచ్చిన కంప్లైంట్ పై ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది.. రాబోయే రోజుల్లో కచ్చితంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని మంత్రి మనోహర్ హెచ్చరించారు

(మొదటి పేజీ తరువాయి..)

## మహిళా దినోత్సవ నిర్వహణ పై సమీక్ష చేసిన మంత్రి సీతక్క

అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు, ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లుగా మంత్రి సీతక్క తెలిపారు,దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించేందుకు కట్టుబడి ఉన్నా మని ఆమె పేర్కొన్నారు, అలాగే రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు, అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని నిర్ణయించిందని ఆమె అన్నారు, అలాగే రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారని ఆమె తెలిపారు, అందులో భాగంగానే రాష్ట్రంలో మహిళలకు పెట్రోల్ బంకులు. హెూటల్స్ మరియు ఇతర మౌలిక పనుల ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు, ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మహిళా సాధికారిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమీషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

## నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు

సూచించారు. మీరు ఆ పని చేస్తే పాముకి పాలు పోసినట్టేనని అన్నారు. అలా చేసే వారి మొత్తం వివరాలను నేను తెప్పించుకుంటున్నాను అని తెలిపారు. జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న విషయం తెలిసిందే. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. మాటలు కాదు ఓట్లు తెప్పించుకున్న వాడే విజేత. నా చుట్టూ తిరుగుతూ వీరుడు సూర్యుడు అని పొగడ్తలు చేస్తే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. జీడి నెల్లూరు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారాలన్నారు. జీడి నెల్లూరు సభ్యత నమోదులో 90వ ర్యాంకు ఉంది. పేదల సేవ అనే మీటింగ్స్ 8 పెడితే 5 మీటింగులకు డుమ్మా కొట్టారు. మూడింటికి మాత్రమే ఎమ్మెల్యే అటెండ్ అయ్యారన్నారు. ఈ లెక్కల్లో నాకు ఏమీ సంబంధం ఉండదు.. చిత్రగుప్తుని లెక్కల్లాగా ఇక్కడ అన్ని రికార్డు అవుతుంటాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరి మీద ప్రజా అభిప్రాయ సేకరణ నిరంతరం కొనసాగుతూనే ఉందన్నారు. సోషల్ మీడియానే భవిష్యత్తు ఆయుధం? మనం చేస్తున్న పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడానికి ఇదే సరైన వేదిక అని స్పష్టం చేశారు. ఎక్కడ ఎన్ని పనులు పెట్టుకున్నా కార్యకర్తలను కలవడం ఒక బాధ్యతగా పెట్టుకుంటాను అని తెలిపారు. కార్యకర్తలకు గౌరవం ఇవ్వడమే కాదు అవసరమైతే కొరడా ఝులిపిస్తాను అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యకర్తలతో 45 సంవత్సరాల అనుబంధం నాది.. గత ఎన్నికల్లో నా దగ్గరి స్నేహితులను సైతం ప్రజా ఆమోదం లేదని పక్కన పెట్టాను.. సీటు ఇవ్వలేను కావాలంటే కాఫీ, టీ ఇస్తా, డిన్నర్ పెడుతా.. కానీ, పార్టీనీ త్యాగం చేయాలేను అని చెప్పారు. ఇకపై నిరంతరం పార్టీ నేతలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా నా ప్రణాళికలు ఉంటాయని సీఎం ప్రకటించారు.

# సీఎం రేవంత్ ను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యే లు, ఎంపీలు

- మామునూరు విమానాశ్రయ నిర్మాణా కు కేంద్రం అనుమతి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిది . ఈ నేపథ్యంలో అందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని శనివారం నాడు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంపీలు,ఎమ్మెల్యేలు కలిసి సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ఎంపీలు కావ్య ,బలరాం నాయక్ ,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి గారు, నాయిని రాజేందర్ రెడ్డి ,రేవూరి ప్రకాష్ రెడ్డి ,కేఆర్ నాగరాజు ,డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు.ద

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు అభినందనలు: కేజీకేఏస్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**



28.02.2025న బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, MD, TGTDC, MD, B C కార్పొరేషన్, MD, టాడి కార్పొరేషన్ ల సమావేశం జరిగిందిద. గౌరవ మంత్రులు తీసుకున్న చర్చల అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (TGTDC) సూత్రప్రాయంగా ఈ క్రింది వాటికి అంగీకరించింది. నీరా కేఫ్ భవనాన్ని తెలంగాణ టాడీ టాపర్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (TTTCFC)కి అప్పగించడం. ఈ విషయాన్ని TGTDC బోర్డు ముందు ఉంచిన తర్వాత అప్పగింత ప్రక్రియ పూర్తవుతుంది. TGTDC బోర్డు తీర్మానం ఆధారంగా రెండు కార్పొరేషన్ల మధ్య విధివిధానాలు, నిబంధనలు మరియు షరతులు & ఆర్థిక బాధ్యతలు ఖరారు చేయబడతాయి అని నిర్ణయించారు. ఇందుకు ప్రత్యేక కృషి చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి, జూపల్లి కృష్ణారావు గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు. వెంటనే TGTDC బోర్డు సమావేశం జరిపి నీరా కేఫ్ ను మా టాడి కార్పొరేషన్ కు అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవాలి.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది సజీవసమాధి

- భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి
- సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట,మార్చి1( వెలుతురు):**

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు.ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్ పోస్ట్ ఏర్పాటు

**హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ):**

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్ట్ సీఈఓ ప్రదీప్ ఫనికర్, సీఐఎస్ఎఫ్‌డీజి మొహంక్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్.. శంషాబాద్ గ్రామంలో ఉండడంతో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులు ఫిర్యాదు చేయడానికి ఇబ్బందిగా మారిందని.. జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్ పోస్ట్ ప్రారంభించినట్లు సీపీ అవినాష్ మహంతి తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కూడా జనాభా పెరిగిందని వారికోసం శంషాబాద్ గ్రామంలో ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని.. కేవలం ఎయిర్ పోర్ట్ ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ తెలిపారు.

# వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

- హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.జిల్లా కు చెందిన ఎమ్మెల్యే లు, ఎంపీలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యే లకు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ,
- గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన ఎంపి కావ్య

(రాపర్తి భాస్కర్ గౌడ్)





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**

వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరునుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎంపీ డా.కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు , మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌వోసీ అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్‌వోసీ ఇచ్చేలా చేసిందన్నారు. దీంతో హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్‌వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఇప్పటికే మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణకు తెలంగాణ సర్కార్205 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. భూ సేకరణ పనులు పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులకు ఎంపీ కావ్యకృతజ్ఞతలు తెలియజేసారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన రాష్ట్ర గౌడ సంఘాల నాయకులు

***ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు, గౌడ సంఘం కు భవననిర్మాణం, నీరా కేఫ్ అంశం పైన మంత్రి ప్రభాకర్ తో చర్చలు***

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**



మినిస్టర్ క్వార్టర్స్ లో శనివారం నాడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ సంఘాల నేతలు , మాజీఎమ్మెల్సీబాలసానిలక్ష్మీనారాయణ,పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ మరియు ఇతర గౌడ సంఘాల నేతలు మంత్రి కలిసిన వారిలో ఉన్నారు,గౌడ సంఘాల పక్షాన గౌడ ప్రముఖులు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని. లక్ష్మీనారాయణ ,పల్లె లక్ష్మణ్ గౌడ్ నీరా కేకు సంబంధించిన ఇష్యూ , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సంబంధించిన అంశం, గౌడ సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన మూడు అంశాలను , రాజకీయ ప్రాధాన్యతకు సంబంధించిన అంశాలను నా దృష్టికి తేవడం జరిగింది నిన్ననే నేను ,పిసిసి మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడామని మంత్రి ప్రభాకర్ భవన నిర్మాణానికి సంబంధించి ప్రముఖులందరిని కలుపుకొని ఈ మార్చి నెల తర్వాత భవన నిర్మాణానికి ప్రారంభించేలా చర్యలు తీసుకుంట మన్నారు,ట్యాంక్ బండ్ మీద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలం విషయంలో గతంలో చూసిన స్థలం కానీ వేరే స్థలాన్ని చూసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఇద్దరికే అప్పగించారు ,నీరాకేఫ్ సంబంధించి టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ఎండి ప్రకాష్ రెడ్డి తో వారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు ,బీసీ కార్పొరేషన్ ,గీతా పారిశ్రామిక కార్పొరేషన్ ఎండీ సమావేశంలో పాల్గొన్నారు ,ఆనాడు శ్రీనివాస్ గౌడ్ ఒక ఆలోచన చేసి నీరాకేఫ్ ఏర్పాటు చేసి ఉండొచ్చు అని,ఇప్పుడు దానిపై రాజకీయం చేయడం అనవసరం

మేము కుల ప్రతినిధులుగా కులానికి సంబంధించిన విషయంలో బాధ్యతగా వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నామనీ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆనాడు నీరాకేఫ్ కట్టే సందర్భంలో గీతా పారిశ్రామిక కార్పొరేషన్ కు దాని హక్కులు అప్పగిస్తే ఈరోజు ఇబ్బందులు ఉండకపోయేది సగం సగం చేయడం వల్ల ఈరోజు ఇబ్బందులు ఉన్నాయి టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,టూరిజం ఎండీ నీరాకేఫ్ స్థలం టూరిజం శాఖకు సంబంధించినది టర్మ్ అండ్ కండిషన్స్ చేసుకొని నీరాకేఫ్ ను పూర్తి స్థాయిలో గీత పారిశ్రామిక కార్పొరేషన్ కు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నాంగౌడ పెద్దలు గమనించండి నేను , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి మేము ప్రతినిధులంగా ఉన్నాం అని మంత్రి ,మీకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకోండి ఎవరు ఏం చేశారు అనేది చర్చ అవసరం లేదు గతంలో చేసిన వారిని గౌరవించుకుంటూనే బాధ్యత గల వ్యక్తులుగా కులానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉన్నాం ,నీరా కేఫ్ కి సంబంధించి ఎవరెన్ని సమావేశాలు పెట్టుకున్నా భవిష్యత్తులో ఇది గీత పారిశ్రామిక కార్పొరేషన్ సంస్థకు అందుతుంది దీనిలో అందరూ మనకు సంబంధించిన వారే వ్యవహారం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది

# మా డబ్బులతో కట్టించిన నీరాకేఫ్‌ని మా టాడి కార్పొరేషన్ కు అప్పగించాల్సిందే

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**



గత టిఆర్ఎస్ ప్రభుత్వం నెక్లెస్ రోడ్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస గౌడ్ గారి చొరవతో నీరాకేఫ్ ని ఆధునిక హంగులతో ఏర్పాటు చేయడం జరిగింది. కల్లుగీత కార్మిక సంఘం మరియు ఇతర గౌడ, కల్లు గీత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రారంభ సభలో అన్ని సంఘాల వాళ్ళము పాల్గొన్నాము. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్మికులకు కేటాయించిన 25 కోట్ల రూపాయలు టాడి కార్పొరేషన్ ద్వారా దీనికోసమే ఖర్చు చేశారు. కానీ దీని నిర్వాహన టూరిజం శాఖకు అప్పగించారు. ఇది సరైనది కాదని కల్లుగీత కార్మిక సంఘం ఆనాడే వారికి చెప్పింది. టూరిజం శాఖ ఈ కేఫ్ లో 6 స్టాల్స్, ఒక హాల్ ని రెంట్ కు ఇచ్చి ఒక స్టాల్ నీరాకు కేటాయించింది. ప్రైవేటు సంస్థ తేనీరా పామ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ సొసైటీ (TPDS) ద్వారా 160 రూపాయలకు లీటర్ నీరా కొనుగోలు చేసి 300 రూపాయల చొప్పున అమ్మి లాభాలు పొందారు. అయినా నష్టాలు వస్తున్నాయని చెప్పి దీనిని తీసివేయాలని చూశారు. బిడ్డింగ్ (వేలంపాట) కు పత్రికలో నోటీస్ కూడా ఇచ్చారు. దీనిని కల్లుగీత కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. 29-09-2023 న కల్లుగీత కార్మిక సంఘం చొరవతో అన్ని గౌడ కల్లు గీత సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి టిఆర్ఎస్ ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పుడు తాత్కాలికంగా వేలం పాటను నిలిపివేశారు. ఆ తర్వాత శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2024 జనవరిలోనే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఈ విషయం కూడా వారి దృష్టికి తీసుకుపోయాము. 13-06-2024 న ప్రత్యేకంగా నీరాకేఫ్ టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని వారికి వినతి పత్రం ఇచ్చాం.దీనిని బేస్ చేసుకొని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 9-10- 2024 న నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని మెమో ఇచ్చారు. 18 -10-2024వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జరిపి తీర్మానం చేశాము. దీనిని ప్రభుత్వానికి ఇచ్చాము.ఈ సదస్సులో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు పాల్గొని తప్పకుండా ఈ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అయినా టూరిజం శాఖ దీనిని లెక్క చేయకుండా ఉన్న ఒక్క స్టాల్ ని కూడా తీసివేయాలని చూస్తుంది.ప్రస్తుతం కిరాయికి తీసుకొని నీరా అమ్ముతున్న సంస్థకు మార్చి 6 న కాళీ చేయాలని నోటీసు ఇచ్చారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గౌడ, కల్లుగీత సంఘాలు ఆందోళనకు దిగాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కల్లుగీత కార్మికులకు బడ్జెట్లో కేటాయించిన డబ్బులతో కట్టించిన ఈ నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్ కి అప్పగించాలి. దీని ద్వారా నెలకు 10 లక్షలకు పైగా ఆదాయం వస్తున్నందున కల్లు గీత కార్మికుల సంక్షేమానికి టాడి కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం.

# పదేళ్లయినా కొలిక్కిరాని పంచాయితీ

ఇక్కడ ప్రజలకన్నా, రాజకీయాలే పైచేయి సాధించాయి. 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి ఏపీ సర్కార్ తీసుకెళ్లింది. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు. ఇదే విషయంలో పదేళ్లు నాన్చిన బిఆర్ఎస్ నేతలు నీతులు వల్లిస్తున్నారు. వాటం తీరు మాట్లాడుతున్నారు. సిగ్ఊఎగ్గూ లేకుండా పంచాయితీలో ఆజ్యం పోస్తున్నారు. నీటి వాటాల సమస్య పరిష్కారం కోసం ముందుగా చిత్తశుద్దితో ఉండాలి.

కెఆర్ఎంబి ముందు సామరస్యంగా మాట్లాడుకోవాలి. గత ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్ జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. కానీ.. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు డుమ్మా కొట్టారు. కెఆర్ఎంబి ఉనికినే ప్రశ్నిస్తున్న తెలంగాణ వాదన వివాదాస్పదంగా మారుతోంది. కెఆర్ఎంబి లేకుంటే ఏపీ, తెలంగాణ మధ్య సమన్వయం ఎలా అని కేంద్ర జలశక్తి శాఖ ప్రశ్నిస్తోంది. విభజన చట్టంలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ప్రతిపాదించిందే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆ కాంగ్రెస్ పార్టీ నుంచే వ్యతిరేకత రావడం ఏంటన్నది ఆలోచించాలి..ఏపీ, తెలంగాణ పరస్పరం మాట్లాడుకొని.. పట్టువిడుపులకు పోతే తప్ప ఈ గొడవ సద్దుమణిగేది కాదన్నది నిజం. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని విభజన చట్టం ప్రతిపాదించింది. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించా లన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కేసీఆర్ మండిపడ్డారు. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు.నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేందప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## సంపాదకీయం..

# అశాస్త్రీయ విభజన.... కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళల్లో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించుకోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించుకుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాథం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికులు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. **66:34** నిష్పత్తితో **512-299** టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ-తెలంగాణలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన **2015**లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెలరోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

# మనకాలపు మట్టిమనిషి శ్రీపాదరావు చిరస్మరణీయులు!



'శవాలపై ఆసనాలు వేయడం.. శవాలపై శాసనాలు చెక్కడం... శవాలపైనే స్వారీ చేయడం.. ఆఖరికి శవాల్నే స్వాహా చేయ్యడమే రాజకీయాలుగా నేడు పరిగణించబడుతున్నాయి.' కేవలం రాజకీయ వ్యవస్థ మాత్రమే ఇంతటి దారుణ స్థితిలో ఉందని నేను చెప్పడం లేదు. సమకాలీన సమాజంలో ప్రతి వ్యవస్థ ఇదే స్థితిలో ఉందని చెప్పవచ్చు. కానీ, ప్రతి వ్యవస్థలో కొందరు భౌతికంగా వెళ్ళిపోయినా.. మన మనస్సుల్లో ఇంకా నిలిచిపోతుంటారు. అందులో ధృవ-తార దుద్దిళ్ళ శ్రీపాదరావు. ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసులకు ఈయన పరిచయం ప్రత్యేకంగా అక్కర్లేదు. కరీంనగరు జిల్లా కేంద్రంలో బస్సు దిగ్గానే ఆయన విగ్రహం నిటారుగా కనిపిస్తుంది. ఆ విగ్రహం చూస్తూనే అటు ఇటుగా వెళ్ళేవాళ్ళు ఉంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పీవీ తర్వాత... అత్యంత ఉన్నత స్థానంలోకి ఎదిగిన ఏకైక నాయకుడు శ్రీపాదరావు మాత్రమే. ప్రజాహితమే లక్ష్యంగా.... ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలన్న నాయకులు కనుమరుగు అవుతున్న నేటి తరుణంలో... ఆయన రాజకీయ జీవితం అందరికీ ఒక దిక్సూచిలాంటిది. నేడు రాజకీయాలంటే దోచుకోవడం... దాచుకోవడం అంటూ కొత్త నిర్వచనం ఇస్తున్న పొలిటిషియన్స్ కి ఆయన గురించి పెద్దగా తెల్వకపోవచ్చు. కానీ, ప్రజలు మాత్రమ ఇటువంటి నేత గురించి తెల్సుకోవాల్సిన అనివార్యత ఉన్నది. గోదావరి, ప్రాణహిత, సరస్వతి వంటి త్రివేణి సంగమం, మానేరు నది పారే ప్రాంతంలో పుట్టిన బిడ్డగా... ప్రజా సేవలో తన మార్కు చూపించిన నాయకుడు శ్రీపాదరావు తెలంగాణా రాజకీయ యవనికపై చిరస్మరణీయులు.

మంథని వంటి మారుమూల ప్రాంతంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా... సబ్బండవర్ణాల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేసిన నేత శ్రీపాదరావు. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో అత్యున్నతమైన శాసనసభ స్పీకర్ పదవి నిర్వహించి, ఆ పదవి కూడా వన్నె తీసుకొచ్చిన మహనీయుడాయన. కొంతమంది రాజకీయ నేతల ఆత్మకథల్లో పేర్కొన్నట్టు.... శ్రీపాదరావు ఒకానొక పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలోనే ఏపీ ముఖ్యమంత్రి పదవికీ పోటీ పడ్డారన్నది నిజంగా సంభ్రమాశ్చర్యమే. ఇప్పటికీ రిమోట్ ఏరియాగా లాగా అనిపించి మంథని ప్రాంతంలో ఎటువంటి సమాచార మార్పిడి వ్యవస్థ లేని పాత కాలంలో ఉత్తరాల ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకుంటూ వాటి పరిష్కారానికై ఆయన స్వయంగా అందుబాటులో ఉన్న బస్సులు, ఎడ్ల బండ్ల మీద తిరుగుతూ వాటిని పరిష్కరించవారేనని అక్కడి ప్రజలు చెప్పుకుంటారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇంకేం, గెలిచాం కదా.... పదవిని ఎంజాయ్ చేద్దామని ఆ రోజుల్లో కూడా కొంతమంది నాయకులు ఉండేవారని నాకు మా నాన్న తరచూ చెబుతుండేవారు. కానీ, శ్రీపాదరావు అటువంటి నేత కాదని తెలిపారు. మా నాన్న తనకి సంబంధించిన ఒక పని మీద... అప్పటి రోజుల్లో మా సొంత నియోజకవర్గం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందర్ రెడ్డి సిఫార్సు లెటర్ తీసుకొని వెళితే... శ్రీపాదరావు మా నాన్నను చూడగానే ఎంతో ఆప్యాయంగా పలకరించి సదరు పని చేసినట్టు మా నాన్న చెబుతుండేవారు. అంటే, శ్రీపాదరావు నమ్ముకున్న కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు ఎంత విలువ, సమయం ఇచ్చేవారో చెప్పేందుకు నాన్న చెప్పిన ఒక సందర్భంను ఇక్కడ చెబుతున్నారు. ఒక నాయకుడు తనకి పరిచయం ఉన్నా... పరిచయం లేని కార్యకర్తకి అయినా ఒక చిన్న పని చేసినా... వారి మరణాంతరం కూడా ఎంతలా గుర్తు పెట్టుకుంటారని చెప్పేందుకు ఈ ఉదంతమే నిలువుటద్దం. ఎన్నికల్లో తన కోసం పని చేసిన మనుషులకు పార్టీ కార్యకర్తలకు మళ్ళీ ఏదైనా పనులు చేయాలన్న తపన్న ఉన్న నాయకులు ఈ కాలంలో ఉహించగలమా? నాయకులకు, కార్యకర్తలకు ప్రస్తుత రోజుల్లో గ్యాప్ ఏర్పడుతున్నది. దాని వల్లే అధికారాలు కోల్పోవడం, ఓడిపోవడాలు జరుగుతున్నాయి. కానీ, శ్రీపాదరావు మంథని నియోజకవర్గం నుంచి అన్నిసార్లు గెలిచారంటే... కార్యకర్తల కోసం... సామాన్య జనం కోసం ఆయన చేసిన కృషి మాత్రమే కారణమని ఆ ప్రాంత బిడ్డగా స్పష్టంగా చెప్పగలను. ఇక నేడు అసెంబ్లీ అంటే నాయకుల మధ్య గొడవ జరిగే ప్రదేశం అని.. ప్రజల సమస్యలు ప్రస్థావించే వేదిక ఇది కాదు అనే అభిప్రాయం సహజంగా ఏర్పడింది. దీనికి కారణం... కారకం చాలా ఉన్నాయి. అవి ఇప్పుడు చర్చించడం సందర్భోచితం కాదు. కానీ, శ్రీపాదరావు మాత్రం చట్టసభ సభ్యుడిగా ఉన్నప్పుడైనా... స్పీకర్ గా ఉన్నప్పుడైనా ప్రజా సమస్యల కోసం మాత్రమే అత్యధిక సమయం వెచ్చించేవారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుని హోదాలో ఎన్టీఆర్... శ్రీపాద రావు స్పీకర్ గా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించారంటే, స్పీకర్ విలక్షణత ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. 1983 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్టీఆర్ ప్రభంజనంలో సైతం శ్రీపాదరావు శాసన సభకు ఎన్నికవడం చూస్తే ప్రజలతో ఆయన నెరిపిన సంబంధం ఎట్టిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన రక్త వారసత్వం, రాజకీయ వారసత్వం అందిపుచ్చుకుని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా శ్రీధర్ బాబు ఎంతలా పని చేస్తున్నారు మనమంతా రోజూ చూస్తున్నాం. చదువుతున్నాం. అది ఒక తండ్రి... ఒక కొడుక్కి ఇచ్చిన క్రమశిక్షణగా చెప్పుకోవచ్చు. ఇక నేటి తరం నాయకులు రాజకీయాల్లో రాణించాలంటే మహనీయులు శ్రీపాదరావును స్ఫూర్తిగా తీసుకొని ముందు వెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నది.




**సాగర్ వనపర్తి,**
పొలిటికల్ అనలిస్ట్
9494041258.

# మల్టీప్లెక్స్‌లకు ఊరట

### 16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి..

### తదుపరి విచారణ 17కు విచారణ

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):** మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.



## 7నుంచి శ్రీవారి తెప్పోత్సవాలు



**తిరుమల, మార్చి1( వెలుతురు):** తిరుమలలో 7 నుంచి 13వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. తొలిరోజు సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పపై మూడుచుట్లు విహరిస్తారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి మూడవరోజు మూడు, నాలుగో రోజు ఐదు, చివరిరోజు ఏడు చుట్లు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. లాగే శ్రీలక్ష్మి జయంతి, తుంబురతీర్థ ముక్కోటి, అన్నమాచార్య వర్ధంతి కార్యక్రమాలనూ టిటిడి నిర్వహించనుంది.

# ఉత్తరాఖండ్ ప్రమాదంలో నలుగురు మృత్యువాత

### కొనసాగుతున్న సహాయక చర్యలు

**డెహ్రాడూన్,మార్చి1( వెలుతురు):** ఉత్తరాఖండ్ లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడిన క్రమంలో ప్రమాదానికి గురైన వారిలో నలుగురు మృత్యువాత పడ్డారు. మంచుచరియలు విరిగిపడ్డ కారణంగా వాటిని తొలగిస్తున్న కార్మికుల్లో 55 మంది అక్కడే చిక్కుకుపోయారు. శుక్రవారం నుంచి కొనసాగుతోన్న సహాయక చర్యల్లో భాగంగా 50 మందిని ఆర్మీ రక్షించింది. అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండగా.. జోషిమఠ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నలుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఇంకా ఐదుగురిని కాపాడేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో ఛమోలీ జిల్లాలోని మనా గ్రామం వద్ద శుక్రవారం మంచు చరియలు విరిగిపడిన ఘటన చోటుచేసుకుంది. ఇది భారత్-టిబెట్ సరిహద్దులో మన దేశానికి చెందిన చివరి గ్రామం. జాతీయరహదారిపై భారీగా పేరుకుపోయిన మంచుమేటలను సరిహద్దు రహదారుల సంస్థ సిబ్బంది తొలగిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. మంచుతో కూడిన వర్షం దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. నిన్న 33 మందిని, ఈ రోజు 17 మందిని ఆర్మీ కాపాడింది. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో జోషిమఠ్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు భారత ఆర్మీ తెలిపింది. ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడటం సాధారణమే. ఈ చరియలు 5 సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్ల వరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20 ఫుట్‌బాల్ మైదానాల్లో 3 మీటర్ల మందం వరకూ కప్పిన హిమంతో సమానమన్నమాట.



## కిచ్చెన్న ఫోర్త్ సిటీ పనులు ఎంత వరకు వచ్చాయి

- సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్న



**వెలుతురు,రంగారెడ్డి జిల్లా, మార్చి 1:**
త్వరగా ఫోర్త్ సిటీ పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి శని వారం నాడు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు.గాంధీభవన్ లో జరుగుతున్న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఇద్దరు నేతలు అప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఫోర్త్ సిటీ పనుల పై సిఎం రేవంత్ రెడ్డి లక్ష్మా రెడ్డిని ప్రశ్నించారు,అలాగే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కేఎల్ఆర్ ను సీఎంరేవంత్రెడ్డిఅభినందించారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించే గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలని లక్ష్మారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.అందుకు అనుగుణంగా పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు, అలాగే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే అని లక్ష్మా రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

## పెంచిన స్కూల్ ఫీజులను వెంటనే తగ్గించాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్
- హయత్ నగర్ జీ స్కూల్ ముందు ధర్నా



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 1:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పాత బస్తీలో ఉన్న జీ స్కూల్ ముందు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా ,ఆందోళన చేపట్టారు , స్కూల్ లో పెంచిన 30 శాతం ఫీజు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగడంతో స్కూల్ వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులపై అధిక ఫీజు వసూలు చేస్తోందని ఆరోపించారు, విద్యార్థుల తల్లిదండ్రులకు పెంచిన ఫీజుల విషయాన్ని తెలుపకుండా పాఠశాల యాజమాన్యం 30 శాతం ఫీజును పెంచిందని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు,స్కూల్ యాజమాన్యం వెంటనే పెంచిన ఫీజులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఆందోళనలకు దిగారు, స్కూల్ యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన ఫలితంగా పాత హై వే హయత్ నగర్ పాత బస్తీ లో ఉన్న జీ స్కూల్ రోడ్డు పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన తో తీవ్ర రాస్తారోకో జరిగింది, దీంతో రోడ్డు పై వాహనాలు నిలిచిపోయాయి,కాగా స్కూల్ యాజమాన్యం పెంచిన ఫీజులపై విద్యార్థుల తల్లిదండ్రులకు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం గా వ్యహరించారు.

## బొంగ్లూర్ లో జరిగిన జాబ్ మేళా

- భారీ సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగులు
- మేళా లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ లు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 1:**
జాబ్ మేళా ద్వారా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఇది నిరుద్యోగులకు ఒక వరమని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు, శని వారం రంగారెడ్డి జిల్లా బొంగ్లూర్ సమీపంలోని ప్రమీద గార్డెన్ లో మేఘా జాబ్ మేళాను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. టాస్క్ ద్వారా 30 కంపెనీలలో 4 వెయ్యిల పైగా ఉద్యోగ అవకాశలు కల్పించడం అభినందనియమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు మేఘా జాబ్ మేలను ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అభిషేక్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు, కాగా ఈ జాబ్ మేళాలో భారీ సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు,



# కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్స్ పంపిణీ

- మంత్రి పొన్నం

- గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, శిక్షణ పొందిన మహిళలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**
హైదరాబాద్ గాంధీ భవన్ ప్రకాశంహల్ లో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానోత్సవం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్







కుమార్, టీజీఐఐసి ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా సంధ్యా రెడ్డి 200 మంది తో ప్రారంభమై రెండు లక్షల పైగా శిక్షణ ఇచ్చారు.వారికి అభినందనలను తెలిపిన మంత్రి ప్రభాకర్ స్కూల్ యూనిఫాం లకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసి తీసుకుంది మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం కుట్టడానికి ఇవ్వడం జరిగింది గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఉండేది.ఉపాధి కల్పించడం కోసమే మహిళలకు ఇవ్వడం జరిగింది. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు మహిళా సంఘాల ద్వారా ఉపాధి కల్పించుకోవాలని మంత్రి పొన్నం కోరారు,కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళలు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని మంత్రి తెలిపారు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది,మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తుందిమ్మ అదనంగా వెయ్యి బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది ,ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు అందిస్తున్నాం,ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ చెప్పారు,పస్త మైనార్టీ సంక్షేమ ద్వారా మైనార్టీలకు కుట్టు మిషన్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు,రాబోయే కాలంలో అన్ని వర్గాలకు కమిషన్ల ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు.

# రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**
రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు.శనివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్,సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియు అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు







ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్.సి.,ఎస్.టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలనుఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి.,ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి.,ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి.,ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ సూచించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి.,ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి.,ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్.సి.,ఎస్.టి కమిషన్ ఛైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ,రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడాన్ని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**
బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను, కులగణన సర్వేలో జరిగినటువంటి లోపాలను ఎత్తి చూపినందుకు బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ అగ్రకులాలకు ఒక న్యాయం బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఒక న్యాయం ఏవిధంగా చూస్తుంది అని ఈ సందర్భంగా అన్నారు.అగ్రకులానికి చెందినటువంటి ఎందరో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడి తిట్టిన వారేనని గాంధీభవన్ తగలబెట్టిన సందర్భాలు కూడా అగ్రకులాల నాయకులు చేశారని,వారికి ఎన్నడూ నోటీసులు ఇచ్చింది గానీ సస్పెండ్ చేయడం గాని జరగలేదని కేవలం బలహీన



వర్గాలకు చెందిన వారినే టార్గెట్ చేయడం ఎంత వరకు సమంజసం.బీసీల గురించి మాట్లాడినందుకే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీపై అగ్రహా వ్యక్తం చేశారు.వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీల అగ్రహానికి గురిగాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- వారం రోజుల్లో బకాయిలు విడుదల చేయకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం : జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**
గత నాలుగున్నర సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిల నిధులు వెంటనే విడుదల వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని అలాగే కోర్సు పూర్తి అయిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని ఆయన అన్నారు ఒకవైపు ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల చేయకుండా ఇంకొక వైపు ప్రవేట్ కళాశాల యజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులు వేధిస్తున్నాడంతో విద్యార్థుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను హరిగోస పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా విద్యార్థులందరికీ న్యాయం చేయాలనీ అన్నారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి విద్యార్థులకు బకాయిలు విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, ఓయు జెఎసి ఛైర్మన్,బండి నరేష్,మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం ఓయు ఇంచార్జ్ గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

- మధు యాష్కీ గౌడ్



**వెలుతురు, ఎల్ బి నగర్, మార్చి 1:**
ఎల్బీనగర్ నియోజకవర్గ యువతకు ఉద్యోగాల కల్పన కోసం ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో కలిసి శని వారం నాడు జాబ్ మేళాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం హస్తినాపురం ఏఎంఆర్ కన్వెన్షన్ లో నిర్వహించారు,స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను మధు యాష్కీ గౌడ్ అందజేశారు,ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాల కల్పన కోసం తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని, దేశ, విదేశాల నుంచి పెట్టుబడులను రప్పించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నట్టు ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ వివరించారు, ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బాబు శుభాకాంక్షలు

**అమరావతి,మార్చి1( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మార్చి1 నుంచి 17వ తేదీ వరకూ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారంతా ఉత్తమ ప్రతిభ కనబరచాలని చంద్రబాబు ఆకాక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సజావుగా రాయాలని మంత్రి లోకేశ్ కోరారు. వేసవి దృష్ట్యా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్కు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# జహీరాబాద్ లో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**జహీరాబాద్ వెలుతురు మార్చి 01:**
మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ఐబీలో ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల చిత్ర పటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అబ్రహాం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేయబడిన కులాలు చైతన్యమై వారి హక్కుల కొరకు ఉద్యమాలు మొదలై వారి అస్తిత్వ పునాదులను నిర్మించుకునే ఈ ప్రక్రియలో జరుగుతున్న పోరాటమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్య సాధనలో భాగంగా 2009 ఫిబ్రవరి 28న గాంధీభవన్ ఘటనలో వీరమరణం పొందిన అమరులు పొన్నాల సురేందర్ మాదిగ,మహేష్ మాదిగ, దేవేందర్ మాదిగ, ప్రభాకర్ మాదిగ,



గత పోరాటంలో వీర మరణం పొందిన తెల్ల బండ్ల రవి అదే ఉద్యమ ప్రస్థానంలో హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో ప్రాణాలర్పించిన దర్శనలా భారతి మాదిగ లు వర్గీకరణ సాధనలో వారి త్యాగం మరువలేనిది. స్వాతంత్ర, తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరుల తీరుగానే మాదిగ జాతి కొరకు ఈ సమాజంలో మార్పు కొరకు జరిగిన అనేక ఉద్యమాలలో పాలుపంచుకొని ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు స్మరించుకుంటూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అనగా మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. భవిష్యత్తులో జరగబోయే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగాలని దానికి సబ్బండ వర్గాలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, కే నవీన్ కుమార్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, టీంకు జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి సుకుమార్, చంద్రయ్య మాజీ సర్పంచ్ మామిడిగి, నర్సి0ములు, ప్రభాకర్, నిర్మల్, అజయ్, కిట్టు, అనిల్, సుందర్, జీవన్, ప్రశాంత్, లాజర్, కర్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ జనవరి నెల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్న టీచర్స్, హెల్పర్స్...
- అంగన్వాడి యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి...
- సీఐటీయూ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి...
- టెక్నికల్ సమస్యతో రాలేవు, వెంటనే వస్తాయన్న జాయింట్ డైరెక్టర్...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 01:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని టీచర్లు హెల్పర్లకు జనవరి నెల వేతనం ఇప్పటివరకు రాకపోవడంతో టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారనీ, కేవలం అంగన్వాడి సెంటర్లపై ఆధారపడి పని చేసే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు వేతనం రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందనీ, కావున తక్షణమే వేతనాలు ఇప్పించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ , హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరబాద్ లోనీ ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భగా జయలక్ష్మి మాట్లాడుతూ పోరాడితేనే డిసెంబర్ నెల వేతనాలు వచ్చాయి, జనవరి నెల వేతనం ఇంకా రాకపోవడం ఏంటని, టెక్నికల్ సమస్య ఉంటే డిసెంబర్ నెల ఎలా వచ్చాయని, జనవరి కూడా రావాలి కదా అని అన్నారు. ఇప్పటివరకు వేతనము ఎందుకు రాలేదని అధికారులను అడిగితే ఏపీజీవీబీ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారినందున ఐఎఫ్ఎస్సి కోడ్ వల్ల ఆలస్యం అవుతున్నాయని సమాధానం చెబుతున్నారే తప్ప ఇప్పటి వరకు వేతనాలు రావటం లేదు, ఇదే రకంగా ప్రతి సంవత్సరం కూడా జహీరాబాద్ ప్రాజెక్టు టీచర్లకు, హెల్పర్లకు మార్చి లేదా ఏదో ఒక వేతనాలు నెల ఆలస్యంగానే రావడం జరుగుతుంది. కావున వెంటనే పై అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వేతనాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రకంగా కూరగాయలు, గ్యాస్ బిల్లులు, మినీ సెంటర్ వాళ్లకు పెరిగిన వేతనాలు ఇవ్వాలనీ, ఫోన్స్, యాప్స్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాణి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నాయకులు జగదాంబ, సబితా, అంజమ్మ, నాగమణి, బుజ్జామ్మ శోభ, బుజ్జమ్మ తదితరులున్నారు.

# జహీరాబాద్ లో ఘనంగా ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:**
జహీరాబాద్ పట్టణంలోని గెస్ట్ హౌస్ ఆవరణలో ఆల్ ఇండియా మజ్లీస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అత్తర్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఎంఐఎం పార్టీ మైనారిటీ లకే కాకుండా బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనారిటీల సమస్యలకై పోరాడుతామని, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ నిరంతరం సమాజ అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు. మజ్లీస్ పార్టీ కులమతాలకు అతీతంగా, అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మొహియుద్దీన్ ఘౌరి, పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ అజమత్ పాషా, జనరల్ సెక్రటరీ శేఖ్ రఫీ, జాయింట్ సెక్రటరీ ఆమెర్ బిన్ అబ్దుల్లా, శేఖ్ ఎలియాజ్, వివిధ వార్డ్ నాయకులు సయ్యద్ మొహసిన్, శేఖ్ సద్దాం, అబ్దుల్ రహీమ్, ఎండీ అయూబ్, సయ్యద్ రషీద్, ఎండీ షఫీ, ఎండీ ముజీబ్, సయ్యద్ హస్సన్, పార్టీ నాయకులు సర్వర్, ఎండీ షఫీ, ఎండీ షరీఫ్, ఎండీ ఖాసీం, అబ్దుల్ నబి, అలీం, కరీం, ఇనాయత్ పటేల్, ఎం ఎం ఏ వలి, సమీర్, రిజవాన్, అజీమ్, జుబైర్, అబ్బాస్, అబ్బు బకర్, షేక్ రఫీ, ముదస్సిర్, సాకిబ్, ఇర్ఫాన్ తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి పరామర్శ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 1:**
నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని శనివారం నాడు పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ పరామర్శించారు.ఇటీవల గుండె శాస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గాలి అనిల్ కుమార్ లు పరామర్శించారు . ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఇండ్ల పద్మను పరామర్శించి ధైర్యం చెప్పిన పల్లె రవికుమార్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 01:**
మునుగోడు మండల ఇంచార్జ్ APO(NREGS) ఇండ్ల నాగరాజు (సింగారం) భార్య ఇండ్ల పద్మ 6 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ అయి తీవ్రంగా గాయపడి ఎల్బీనగర్ రాక్ టౌన్ కాలనీలోని పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ శనివారం రాత్రి హాస్పిటల్ కు వెళ్లి పద్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ తో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, జర్నలిస్ట్ పోగుల ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## సెల్ ఫోన్ టవర్ పనులను వెంటనే నిలిపి వేయాలి...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 01:**
జహీరాబాద్ పట్టణములోని సాయిరామ్ నగర్ కాలోనిలో ఇండ్ల మధ్యలో ఏ. అంజిరెడ్డి ఇంటిపై ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ పనులను నిలిపి వేయాలని కాలోనివాసులు శనివారం స్థానిక ఆర్డీఓపి. రాంరెడ్డి కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మా కాలోనిలోని ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయడంవల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు అధికంగా ఉన్నందున వాటి పనులు వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలోనివాసులు పాల్గొన్నారు.

# స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు బాల్య వివాహ చట్టాల పైన అవగాహన సదస్సు





**పాలకుర్తి వెలుతురు మార్చి 01:**
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్, మరియు కర్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లలో స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో ' బాలల హక్కులు మరియు వివాహ చట్టాలు పైన అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ అవగాహన సదస్సులో స్కోప్, ఎన్జీవో, సి ఎస్ ఎం లు నాద్ర తబస్సుమ్, తరుణ్,మరియు భరోసా సిబ్బంది రేష్మ, సునీతలు ప్రసంగిస్తూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను వివరించడం జరిగింది. అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు మరియు అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ మరియు బాధ్యతలు గురించి వివరించారు, హక్కులను భంగం కల్గినప్పుడు బాలలకు ఉన్న చట్టాలను ద్వారా రక్షణ పొందాలని చెప్పారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు , బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలల పై లైంగిక వేదింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరిస్తూ వాటికి సంబంధించిన చట్టాలను పిల్లలకు అవగాహన చేయడం జరిగింది. అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కానీ స్కోప్ ఎన్జీవో వారికి గాని కాల్ చేసి సమాచారం అందియాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శోభ రాణి, కార్మల్ స్కూల్ హెచ్ఎం లైజబీత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మనసు ఉండాలి గాని మార్గం ఉందని నిరూపించిన కోమ్మాయిగూడెం గ్రామస్తులు



- ఆర్థించే చేతులు కన్నా సాయం చేసే చేతులు మిన్న

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 1**
కోమ్మాయిగూడెం గ్రామం చెందిన నిరుపేద కుటుంబ0 దూది మెట్ల బిక్షపతి, లక్ష్మమ్మ గతంలో తల్లిదండ్రులను కోల్పోయారు. నిరుపేద కుటుంబం ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు, కుమారునికి ఆరోగ్యం సహకరించక , ఇంటి వద్దనే ఉన్నాడు , ఒక కుమార్తె పెళ్లి అయింది. రెండో కుమార్తె పెళ్లికి , ఊరంతా అండదండలతో ఎవరికి తోచిన సహాయం వారు చేశారు. సహాయం చేసే గుణం, కోమ్మాయిగూడెం గ్రామానికి ఉందని నిరూపించుకున్నారు.

# హయత్ నగర్ కోర్టు కు త్వరలో నూతన భవనాలు : జడ్జి షామ్ కోషి

- హయత్ నగర్ కోర్టు కు త్వరగానే జడ్జి నియామకం




**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 1:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కోర్టు నూతన బార్ అసోసియేషన్ హాల్ ప్రారంభిత్సవ కార్యక్రమం హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరుగగా పీ. సామ్ కోషి హై కోర్టు జడ్జి మరియు రంగారెడ్డి జిల్లా అడ్మిన్ జడ్జి, హై కోర్టు జడ్జి బి. విజయసేన రెడ్డి ,హై కోర్టు జడ్జి నర్సింగరావు నందికొండ , రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపాల్ మరియు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎస్,శశధర్ రెడ్డి ,XI ఏడీజీ పీ .జయప్రసాద్ ,XIV ఎంఎం జడ్జి సల్మా ఫాతిమా న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు పిల్లరిశెట్టి శ్రీనాథ్ మరియు వారి టీం సభ్యులు, బార్ కౌన్సిల్ మెంబెర్స్, సీనియర్ న్యాయవాదులు రాపర్తి కుమార్ గౌడ్,హయత్




నగర్ కోర్టు కార్యనిర్వాహక సభ్యులు, మహిళా న్యాయవాధులు, పోలీస్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు,ఈ సందర్భంగా హై కోర్టు జడ్జి మరియు రంగారెడ్డి జిల్లా అడ్మిన్ జడ్జి పీ . సామ్ కోషి మాట్లాడుతూ త్వరలో కొత్త కోర్టు భావనములు, కాక్షిదారులకు వాష్ రూమ్ లు మరియు ఖాళీగా ఉన్న కోర్టు కు జడ్జి ని నియమించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్య క్రమంలో స్థానిక కోర్టు న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# ప్రారంభోత్సవానికి మహామార్కండేయ మహర్షి ఆలయం రెడీ



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 01 :**
నారాయణఖేడ్ పట్టణంలో ప్రారంభోత్సవానికి మహామార్కండేయ మహర్షి ఆలయం రెడీ లక్ష్మీ నారాయణపురం నుండి నాలా చెరువు తదనంతరం నారాయణఖేడ్ గా రూపుదిద్దుకున్న నియోజకవర్గంలో ఆధ్యాత్మికత దైవచింతనకు లోటు లేదు.యతీశ్వరులు, మునులు, సాధుసంతులు నడయాడిన పుణ్యభూమిగా నారాయణఖేడ్ విరాజిల్లుతుంది. అనేక ఆధ్యాత్మిక,చారిత్రాత్మక ఆలయాలు ఉన్న నారాయణఖేడ్ లో మరో కలికితురాయిగా తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మహా మార్కండేయ మహర్షి ఆలయం నిర్మాణం పూర్తయింది. నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో తూర్పుకు అభిముఖంగా సరిగ్గా ఆగస్టు 2023 లో ప్రారంభమైన ఆలయ నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. మార్చి నెల మూడు నుండి ఆరో తేదీ వరకు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు, పద్మశాలి కుల బాంధవులు చేపట్టబోతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్కండేయ ఆలయంలో బ్రహ్మసూత్ర లింగాన్ని ప్రదర్శించబోతున్నట్లు బ్రహ్మశ్రీ గురురాజశర్మ తెలిపారు. ప్రత్యేకించి తమిళనాడు రాష్ట్రం మహాబలేశ్వర్ నుంచి విగ్రహాలు తీసుకువచ్చారు. కాగా ఇట్టి కార్యక్రమాలు రంగస్థలం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించనున్న కార్యక్రమంలో యతీశ్వరులు, మునులు, సాధుసంతువులు, నాయకులు,పుర ప్రముఖులు పాల్గొనే ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వహణ బాధ్యులు తెలిపారు.

# తుర్క యాంజల్ వద్ద రోడ్డు ప్రమాదం

## ఓ విద్యార్థి మృతి- ఇరువురికీ తీవ్రగాయాలు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 1:**
రంగారెడ్డి జిల్లా తుర్క యాంజల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఇం జనరింగ్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు, మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు, వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు, అయితే ఈ ఘటనపై ఆదిభట్ల పోలీసుల వివరాల ప్రకారం భారత్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న కొంతం మనోజ్ రెడ్డి అనే విద్యార్థి తన స్నేహితులతో కలిసి స్కూటీ మీద వెళు తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మనోజ్ రెడ్డి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు, అయితే ఈ ప్రమాద ఘటనపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదుచేసి విచారిస్తున్నారు,



# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 1**

మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగినది. హెడ్మాస్టర్ గా బి.భూమిక కలెక్టర్గా జి. నవ్య, డీఈవోగా వి. వర్షిని, ఎంఈఓ గా ఆర్. జ్యోతి అధికారులుగా బాధ్యతలు నిర్వహించినారు. స్కూల్ హెడ్మాస్టర్ జ్యోతి రామన్నపేట ఎంఈఓ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం అనేది విద్యార్థులకు వారి యొక్క ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రోత్సాహకరంగా, ఉంటుందని తెలిపినారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ సృజన, స్వరూప, రాణి , మంగ, లక్ష్మీ ,సామ్రాజ్యం, శివ, పార్వతి, రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 1:**

చౌడుప్పల పట్టణ జాతీయ రహదారి వద్ద ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం రోజున చౌటుప్పల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మార్పీఎస్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం 50 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచంద్రం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్, ఉదారి వెంకటేష్ గ్యార కృష్ణ, ఉదారి నరసింహ, ఎర్ర శంకర్, ఆరుట్ల లింగస్వామి, బోడ్డు గణేష్, సుక్క కృష్ణ, రుద్రాల యాదగిరి, బోయ సృజన, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 1 :**

చౌటుప్పల్ మండలం మందోళ్ళ గూడెం గ్రామపంచాయతీ పరిధి సింగరాయ చెర్వు గ్రామంలో శనివారం రోజున తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరు కృష్ణారెడ్డి ఎండిపోయిన వరి పొలాలను పరిశీలన చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్ ఆరుకాలం కష్టపడిన వరి ధాన్యం వేయగా భూగర్భ జలాలు అందక, మోటార్లు పనిచేయక ఈ గ్రామంలో 120 ఎకరాలు పొలాలు ఎండిపోయినాయని, ప్రతి రైతుకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండే శ్రీశైలం, చప్పిడి రాఘవరెడ్డి, నీల అంజయ్య, రవి, చప్పిడి రఘునాథరెడ్డి, కళ్లెం రామచంద్రారెడ్డి, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు మరణం లేదు

- **జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు**
- **చింతపల్లి అంబేద్కర్ చౌరస్తా లో మాదిగ అమరవీరులకు ఘన నివాళ్ళు**
- **మాదిగ అమరవీరులకు మరణం లేదు**
- **ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల్ అధ్యక్షులు కోడు దుటి లక్ష్మణ్ మాదిగ**

**చింతపల్లి వెలుతురు మార్చ 01**

ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరులకు పువ్వులదండలు ఘనమైన నివాళి అర్పించారు పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులోఅసువులు బాసిన అమరులను స్మరిస్తూ మాదిగ అమరవీరులకు చింతపల్లి అంబేద్కర్ చౌరస్తాలో అనరవీరులను నివాళి అర్పించారు మాట్లాడుతూ.. మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు జగతి ఉన్నత కాలం సజీవంగా జీవించి ఉంటారని అమరుల ఆశయ సాధన కోసం మంద కృష్ణ మాదిగ గారి సారథ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగల సిద్ధమై ఉండాలని మాదిగల విజయం అమరులకు అంకితం అని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్రనాయకులు వింజమూరు కృష్ణ ఎర్ర జగన్ జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటరమణ యాదగిరి శంకర్ జంగయ్య నరేష్ యాదయ్య రాజు నల్ల సైదులు శీను తదితరులు పాల్గొనడం జరిగింది



# భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిములు పూర్తి చేయాలి

- **భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలి**
- **జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 2**




భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని, భవన నిర్మాణ కార్మికులకు, లేబర్ కార్యాలయాల్లో, ఉన్న పెండింగ్ లో క్లయిములన్నీ, పూర్తి చేసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు అన్నారు. స్థానిక సీఐటీయు మండల కార్యాలయంలో జరిగిన రామన్నపేట పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని సంఘం డైరీ, క్యాలెండరు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి భద్రత కల్పించడంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా లేబర్ కార్యాలయాల్లో ప్రభుత్వం నుండి రావాల్సిన క్లయిములు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. రోజుల తరబడి కార్మికులు కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నాయన్నారు.వెంటనే క్లైములన్నింటినీ పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించి కార్డుతో సంబంధం లేకుండా అనారోగ్యంతో మరణించినా ఆరు లక్షల భీమా అందించాలని డిమాండ్ చేశారు. రాసాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దురక నర్సింహా, గోల్లూరి నాగరాజు, గొరిగే మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, నాగేశ్వర్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు.. ఎండుతున్న నీటి తొట్లు

- **మూగజీవాలకు అందని త్రాగు నీరు**
- **నీటితోట్లను శుభ్రపరచి నిత్యం నీరు ఉండేలా అధికారులు చర్యలకు పూనుకోవాలి.**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 01:**

సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలో గత ఐదు సంత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కరువు వచ్చింది.మండల పరిధిలో బావులు,బోరులు ఎండిపోయాయి. ఏ ఒక్క చెరువు,కుంటల్లో నీరు లేదు. వరి నాట్లు వేసినా పొలాలకు సరిగా నీరు అందకపోవడం తో ఎండుతున్న వరిపొలాలు పశు వుల గ్రాసంగా మారుతున్నాయి. ఎండాకాలంలో మూగజీవాలకు త్రాగు నీరు లేక చనిపోతుంటాయి.వాటిని కాపాడుకోవడం కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నీటి తొట్లను నిర్మించారు.గత కొంత కాలంగా అవి నిరుపయోగంగా ఉండటం వల్ల వాటిలో చెత్త,చెదరం ఎండిన నాచు ఉన్నాయి.వాటిని వేసవి ప్రణాళిక లో భాగంగా శుభ్రపరచి నాచు రాకుండా రంగులు వేసి నిత్యం నీటిని నింపి ఉంచేలా ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# హయత్ నగర్ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- కార్పొరేటర్ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 1:**

హయత్ నగర్ డివిజన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశుద్ధ కార్మికులను కోరారు,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని సాయి కాలనీలో పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన డంపింగ్ యార్డ్ వద్ద చెత్తను చూసి వెంటనే సంబంధిత శానిటేషన్ సూపెర్వైసోర్ యాదయ్య ను పిలిచి డంపింగ్ యార్డ్ లా వద్ద చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, దుర్వాసనతో దోమలు పెరిగి కాలనీవాసులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని, కావున డివిజన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచాలని నవ జీవన్ రెడ్డి సూచించారు,సంబంధిత సిబ్బందికి చెత్త ను వెంటనే తొలగించాలని సూచించారు అదేవిధంగా దోమలు ఎక్కువ ఉన్న కాలనీలను గుర్తించి దోమలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంటమాలజీ సూపెర్వైసోర్ కుమార్ కు కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# వడ్లకొండ పాపయ్య మృతి బిజెపి, పార్టీ కి తీరని లోటు

- బిజెపి రాష్ట్ర నాయకులు డావ శ్రీనివాస్

**చింతపల్లి వెలుతురు మార్చ 01**

చింతపల్లి మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ బిజెపి నాయకులు వడ్లకొండ మల్లేష్ యాదవ్ తండ్రి వడ్లకొండ పాపయ్య (80)రక్తపోటుతో బ్రెయిన్ డెడ్ అయి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. బిజెపి సీనియర్ నాయకులు దావ శ్రీనివాసులు, కుక్కడపు రామకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,బాల్ జంగయ్య గౌడ్, గొడుగు శ్రీనివాస్,భీమేష్, వనం శేషు కుమార్,గిరి గౌడ్ లు పాపయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించటం జరిగింది. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ పాపయ్య కుటుంబానికి ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం దురదృష్టకరమైన సంఘటన వారి కుమారుడు మల్లేష్ యాదవ్ కు బిజెపి పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలిపారు.

**సిపిఐ నాయకుల పరామర్శ:**

సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జని బాబురావు, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాధరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అంజల్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ రావు, సన్నాయిల ఎల్లయ్య, ఎదుల రామారావు, మర్రు రామారావు తదితరులు పాల్గొని మృతదేహం పై ఎర్రజండాకప్పి అంత్యక్రియల ప్రదర్శనలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను నిర్వహించాలి

***అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్యలు ప్రారంభించాలి.***

***డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.***

**నల్లగొండ వెలుతురు మార్చి 01:**

దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికి దళితుల దరి చేరడం లేదు అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. డి హెచ్ పి ఎస్ నల్లగొండ జిల్లా సమావేశం గోస్కొండ లింగన్న అధ్యక్షతన మగ్గంభవన్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికండి సత్యం హాజరైన్నారు. అనంతరం మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది. సమ న్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తున్నది. తరతరాలగా అంచివేత, అంటరానితనం, వివేక్షత, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయంకోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అన్నారు.దేశవ్యాప్తంగా దళితులకు కనీస రక్షణ




కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖ ప్రకటించింది. ప్రతీ చిన్న విషయంలోను దళితులనే టార్గెట్ చేయడం బీజేపీ పాలనలో పరిపాటిగా మారింది.ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు అభద్రతలో దుర్భర దారిద్రంలోకి మారాయని చెప్పారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో 20% ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్ కేటాయింపు చేశారని ఇది దళితుల పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు .కేంద్ర బిజెపి పాలనలో 300 రెట్లు దాడులు దౌర్జన్యాల పెరిగాయన్నారు భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం ద్వారా రిజర్వేషన్లు తొలగించడం ద్వారా అగ్రకుల ఆధిపత్య శక్తులకు అండగా నిలబడాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నేటితరం సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పాలనలో కులదురహంకార హత్యలు పెరుగుతున్నాయని చెప్పారు అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్యలు ప్రారంభించాలన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

- ప్రియదర్శిని మేడి



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని ఆమె ఆకాంక్షించారు.

# జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 01**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 18 రకాల ట్రేడ్లలో (మేషన్, టైలరింగ్, కార్పెంటర్ రంగాలను మినహా) శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం క్రింద అందిన దరఖాస్తులలో ఎల్-1 స్థాయిలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వాటిని నిబంధనల మేరకు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. యువతకు భవన నిర్మాణ రంగం, పెయింటింగ్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, ప్లంబింగ్, మోటార్ సైకిల్ మరమ్మత్తు వంటి వాటిపై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించి సేంద్రియ ఎరువుల తయారీ, ఉద్యానవన పంటలు ఇతర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రస్తుత సమాజంలో డిమాండ్ ఉన్న రంగాలను ఎంచుకొని శిక్షణ పొంది జీవితంలో స్థిరపడే అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ వై. రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజనీపుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ప్రధమ బహుమతి

- మల్లికార్జున సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 50 వేల రూపాయలు రెండవ బహుమతి
- 14 టీంల క్రికెట్ పోటీలు
- హరీష్ మెమోరియల్ క్రికెట్ ఆధ్వర్యంలో పాల్గొనున్న క్రికెట్ టీములు







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 01**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ 2 గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బెల్లంపల్లి ప్రీమియం లీగ్ పోటీలలో బెల్లంపల్లి నియోజకవర్గం లోని 14 టీంలు ఉన్నాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న బి వన్ గ్రూప్ కు చెందిన బండారి స్ ష్టై హోప్స్ ఇప్పటికే వరుసగా పలు జట్లపై 6 విజయం సాధించింది సీనియర్ ప్లేయర్ యాదండ్ల భాస్కర్ నేతృత్వంలో కోచ్ బండారి ప్రవీణ్ నేతృత్వంలో పలు టీమ్లపై విజయం సాధించారు. బెస్ట్ బ్యాట్స్మెన్ మల్లికార్జున్, రాజేష్ లకు వెయ్యి రూపాయలు చొప్పున బెస్ట్ సిక్సెస్ కి 500 రూపాయలు యాదండ్ల భాస్కర్ అందజేశారు. ఈ క్రికెట్ పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణిగుంట్ల ప్రవీణ్ టాస్ ఎగరేసి పిల్డింగ్ చేసే వారికి బాలు అందజేశారు. ఈ క్రికెట్ పోటీలు ఈనెల 9వ తేదీ ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు యాదండ్ల భాస్కర్ తెలియజేశారు. మొదటి బహుమతిగా అంజనీపుత్ర ఎస్టేట్స్ మంచిర్యాల చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఆధ్వర్యంలో గెలుపొందిన ఆటగాళ్లకు లక్ష రూపాయల బహుమతి అందజేయనున్నారు.

# రామన్నపేట ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ చిన్న నాయక్ అదనపు బాధ్యతలు స్వీకరణ

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 1**



ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ ఎం. చిన్న నాయక్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈశ్వర్ అదనపు చదువుల నిమిత్తం గాంధీ మెడికల్ కళాశాల కు వెళ్లగా ,యాదాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ చిన్ను నాయక్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ చిన్ను నాయక్ కు స్వాగతం పలికి, డాక్టర్ ఈశ్వర్ కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చిన్ను నాయక్ మాట్లాడుతూ... వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ



మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి వీరన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, మాధవాచారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 01**



జిల్లాలో ఈ నెల 5 నుండి 25 వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య లతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థినులను తనిఖీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, ప్రశ్నా పత్రాలు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వ యంతో వ్యవహ రించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ముఖ్య పర్యవేక్షకులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యంలో మానవాళి పరిరక్షణలో పక్షుల పాత్ర ముఖ్యమైనది

- ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.. సువర్ణ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 01**




పక్షులు జీవ వైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా? సువర్ణ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సి.సి.ఎఫ్. శరవణన్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, నీరజ్కుమార్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ బర్డ్స్ స్టడీస్ (రిషి వాలీ) డా? శాంతారామ్, వెట్ లాండ్స్ ఎక్స్పర్ట్ డాంఎం గుజ్జా భిక్షం, బర్డ్స్ మైగ్రేషన్ స్టడీస్ ప్రముఖులు డా? సాతియా సెల్వం, హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ ఎన్.జి.ఓ. సీతారాంరెడ్డి, బర్డ్ బయో జియోగ్రఫీ ప్రముఖులు డా? రాబిన్ విజయన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాట్లాడుతూ పర్యావరణంలో పక్షుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ నేపథ్యంలో బర్డ్ ఫెస్టివల్ వర్క్షాప్లు దోహదపడతాయని అన్నారు. పక్షుల సంరక్షణ ఒక అలవాటుగా మార్చుకోవాలని, ఇందు కోసం కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పర్యావరణంలో పక్షుల శబ్దాలను పరిశీలిస్తూ వాటి గురించి నిపుణుల సహాయంతో వివరాలు తెలుసుకోవాలని అన్నారు. దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విద్యార్థి దశలోనే పక్షులపై ప్రేమ చూపిస్తూ ఒక అలవాటుగా చేసుకోవడం వలన ప్రధాని అయిన తరువాత పక్షుల పరిరక్షణ, అధ్యయనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాలలో కాకులు చాలా వరకు అంతరించిపోయాయని, రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను దసరా పర్వదినాలలో బంధించి చూడటం నేరమని, సహజ సిద్ధంగానే చూడాలని అన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో పతంగుల కోసం వాడే మాంజా దారం వలన ఎన్నో పక్షులు చనిపోతున్నాయని, ఇలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు. కొన్ని రకాల పక్షులు వేటగాళ్ళ బారిన పడి అంతరించిపోతున్నాయని అన్నారు. వివిధ దేశాలలోని అనేక రకాల జాతుల పక్షులు వాతావరణ మార్పులను గుర్తించి తమ జ్ఞానంతో వందల, వేల కిలోమీటర్లు ప్రయాణించి మన దేశానికి వచ్చి తిరిగి వాటి దేశాలకు వెళ్తాయని అన్నారు. సలీం అలీ దేశంలోని వివిధ రాష్ట్రాలలో సర్వే నిర్వహించి పక్షులపై పుస్తకం రూపొందించారని, మన రాష్ట్రంలో కవ్వాల్ ప్రాంతంపై పరిశోధించారని తెలిపారు. పక్షులను రక్షించుకోవడం, ఆవశ్యకతపై ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బర్డ్ ఫొటోగ్రఫీలో పక్షుల ప్రతి కదలికను గమనించి, వాటి జీవన విధానాన్ని తెలుసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జీవితంలో పక్షుల అవసరం తెలుసుకుంటారని తెలిపారు. పిచ్చుక జాతి అభివృద్ధి కోసం మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్లలో గోదావరి, ప్రాణహిత నదీ తీరాన ఉన్న అటవీ ప్రాంతంలో పక్షి సంపద అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా అధిక మొత్తంలో అటవీ ప్రాంతం కలిగి ఉందని, జిల్లాలోని అడవులలో అనేక రకాల పక్షి జాతులు జీవిస్తున్నాయని తెలిపారు. విద్యాసంస్థలలో విద్యార్థులను చారిత్రాత్మక ప్రదేశాలకు తీసుకువెళ్ళి విజ్ఞానం కల్పించడంతో పాటు జీవ వైవిధ్యంలో ప్రక్షుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు. వర్క్షాప్లో దేశంలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తున్న పక్షుల వివరాలు, వాటి జీవన విధానం, పర్యావరణంలో పక్షుల పాత్రపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్లో సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన బ్రౌచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎఫ్.డి.ఓ. సర్వేశ్వర్రావు, వరల్డ్ వైల్డ్ లైఫ్ అధికారులు ఫరిదా తంపాల్, బండి రాజేశ్వర్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు, అటవీ శాఖ అధికారులు, అటవీ కళాశాల (ములుగు) విద్యార్థులు, జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 01**



లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖ ఎ.ఈ.లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన, ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పరిరక్షణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్.-2020 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు రెవెన్యూ రికార్డులను సరి చూసుకోవాలని, అర్హత గల వారికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీల సమయంలో భూములు నీటి వనరులు, బఫర్ జోన్, ఎఫ్.టి.ఎ.లలో ఉండకుండా చూడాలని, లే-అవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలని, నిషేధిత భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ను గుర్తించాలని, అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలోని ఆస్తి పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలం అయినందున గ్రామాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వేసవిలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పంచాయతీ శాఖకు సంబంధించిన డైరీ-2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ లక్ష్యాసాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవం


## *నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడిల్ శంకర్*

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 1**

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్వంలో నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యదితిగా నకిరకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి శంకర్ పాల్గొని అమరవీరుల ఆశయాసాధనకు పనిచేస్తు మన వాటా మనకు దక్కే అంతవరకు పోరాటం చేస్తా మని తెలియచేశారు. మంత్రి వర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యే లకు ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య. మండల ఇంచార్జ్ నల్ల స్వామి, కందల దేవేందర్, సీనియర్ నాయకులు వంగాల మారన్న, నోముల శంకర్, మేడి స్వామి, మేడి ఆంజనేయులు, కక్కిరేణి రవి, నోముల కృష్ణ . మాదిగ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రవి, మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి. వివిధ గ్రామ అధ్యక్షులు జానపల లక్ష్మణ్, గాదె ప్రభాకర్, బూడిద కిరణ్, కొండగడప నవీన్, చిప్పలపల్లి అంజయ్య ,సింగపంగా నర్సింహా లు, నోముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ హైదరాబాద్ పరుగులు





**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ %-% ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి HMDA బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

# పురాతన సనాతన ధర్మమే లోకానికి రక్ష

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

హిందూ ధర్మ రక్షణ మనందరి కర్తవ్యం. పురాతన సనాతన ధర్మమే లోకానికి రక్ష' అని ద్వారక శారద పీఠాధీపతి శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి సదానంద్ సరస్వత్ జీ అన్నారు. స్వామీజీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 49లోని 'విజయక్రాంతి', 'మెట్రో ఇండియా' దినపత్రికల చైర్మన్, ఎండీ చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతుల నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతులు, డైరెక్టర్ సౌమ్య, కుటుంబ సభ్యులు స్వామీజీకీ పాదుకా పూజ నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ప్రయాగ్రాజ్ కుంభమేళా గంగానది కోట్లాది మందిని ఒక చోట చేర్చిందన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. సనాతన ధర్మం శాశ్వతమైందని, వేదాలే అందుకు నిదర్శనమని కొనియాడారు. వేదాలు చదివి హిందూ ధర్మాన్ని తెలుసుకోవచ్చన్నారు. సనాతన ధర్మ వైదిక ధర్మమని, అనుసరణీయమన్నారు. మన సంస్కృతిలో అనాదిగా గురు సంప్రదాయం ఉందన్నారు. నేటికాలంలో కొందరు దుష్టులు హిందూ మతాన్ని నాశనం చేసేందుకు చూస్తున్నారన్నారు. వారి నుంచి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. హిందూ ధర్మాన్ని రక్షించేందుకే ఆదిశంకరాచార్యులు అవతరించారని గుర్తుచేశారు.



# రేవంత్ ఢిల్లీ టూర్ పై రాజకీయం

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**



ప్రధాని మోదీని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ తర్వాత పలు రకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణ , ప్రత్యారోపణలు సాగుతున్నాయి. ప్రధాని ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం కేంద్ర- రాష్ట్ర సంబంధాల్లో భాగమే. సమాఖ్య విధానంలో ఇది సాధారణమే. కాని కేంద్రంలో ఓ పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని, ముఖ్యమంత్రి భేటిని రాజకీయ కోణంలో చూసే పరిస్థితి ఉంటుంది. అయితే ఏ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి, మోదీని కలిశారు. ప్రధాని మోదీతో భేటి కి ముందు సీఎం రేవంత్ రెడ్డి మోదీ పై విరుచుకుపడిన పరిస్థితి. సాధారణ ఎన్నికల స మయంలోను, ఢిల్లీ శాసన సభ ఎన్నికల సమయంలో అప్పటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మాత్రమే ఓ రేంజ్ లో మోదీని టార్గెట్ చేసేలా విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత అదే రేంజ్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని టార్గె చేసేలా గత కొద్ది రోజుల క్రితం మాట్లాడారు. కుల గణన విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ లక్ష్యంగా టార్గెట్ చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం ఏకంగా ప్రధాని మోదీ లక్ష్యంగా విమర్శలు చేశారు. మోదీ అసలు బీసీనే కాదని, లీగల్లీ కన్వర్టడ్ బీసీ అని వాఖ్యానిస్తూ మోదీని అగ్ర వర్ణ నాయకుడిగా అభివర్ణించారు. ఆయన పుట్టింది అగ్రకులంలోనే అంటూ, తాను 2001లో ముఖ్యమంత్రి అయ్యాక బీసీగా తన కులాన్ని మార్చుకున్నారని దుయ్యబట్టారు.బీసీ సర్టిఫికెట్ ఉన్నా, బీసీల పట్ల మోదీకి తీవ్ర వ్యతిరేకత ఉందని రేవంత్ చెప్పారు. దేశంలో బీసీ లెక్కలు తీయకుండా మోదీనే అడ్డుపడుతున్నట్లు చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. అంతే కాదు, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఇలా రేవంత్ రెడ్డి మోదీని బీసీల వ్యతిరేకిగా అదే రీతిలో తెలంగాణ ప్రాంతానికి వ్యతిరేకిగా టార్గెట్ చేస్తూ మాట్లాడిన పరిస్థితి. రాష్ట్ర మీడియాతో పాటు, జాతీయ మీడియా కూడా రేవంత్ కామెంట్స్ ను పెద్ద ఎత్తున కవర్ చేయడం విశేషం.6 నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ గత ఆరేడు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. క్యాబినెట్ లోని టాప్ ఐదుగురు మంత్రులు మాత్రమే సంతోషంగా ఉన్నారని, వారికి మాత్రమే ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని మిగతా వారంతా అసంతృప్తితో ఉన్నారన్న వ్యాఖ్యలు చేశారు.ఇక చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, వారిలో కొద్ది మంది ఫాం హౌస్ లో ఇటీవలే సమావేశమయ్యారని చెప్పడం ఇవన్నీ చూస్తే తెలంగాణలో ఏదో జరుగుతుందన్న అనుమానాలు రెకెత్తించేవే. అదీ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నోట ఇలాంటి మాటలు రావడం అంత ఆషా మాషీగా మాట్లాడిన మాటలే కావని, అలాంటి పరిస్థితి ఎంతో కొంత కాంగ్రెస్ సర్కార్ లో ఉండోచ్చన్న చర్చ సాగుతోంది. అయితే ఇది ఓ మంత్రి పై అసంతృప్తితో నలుగురైదుగురు ఎమ్మెల్యేలు సమావేశం అయితే అదేమి పెద్ద విషయం కాదని కాంగ్రెస్ చెబుతున్నా ఇవి ప్రమాద ఘంటికలేనన్నది స్పష్టం. ఇలాంటి సంచలన వ్యాఖ్యల అనంతరం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మోదీని కలవడం కూడా ఓ ప్రాధాన్యత అంశంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.ఆరు నెలల్లో కాంగ్రెస్ సర్కార్ కూలిపోతుందని మాజీ మంత్రి బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయకర్ కూడా ఈ మధ్యనే మాట్లాడటం విశేషం. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య కుమ్ములాటలు జరుగుతున్నాయని, ప్రభుత్వం కుప్పకూలుతుందని ఎర్రబెల్లి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ఘోర పరభావం వల్ల పార్టీ నేతల్లో, కార్యకర్తల్లో విశ్వాసం లోపించిందని చెప్పారు. ఎర్రబెల్లి మాత్రమే కాకుండా, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేతలు హరీశ్ రావు, కవితలు కూడా పలు వేదికలపై ఇదే అంశాన్ని ప్రస్తావించడం విశేషం. ఇక లెటెస్ట్ గా ఎమ్మెల్సీ కవిత విమర్శలు చూస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ను బీజేపీనే కాపాడుతుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న నాయకుడని, బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ ద్వారా బీజేపీకి రేవంత్ రెడ్డి సన్నిహితంగా ఉంటున్నారన్న అర్థం వచ్చేలా ఉంది. విపక్షాలతో రాజకీయం ఇలా ఉంటే ఈ మధ్య కాలంలో అంతర్గతంగా కొంత అసంతృప్తి కాంగ్రెస్ పార్టీలో కనిపిస్తోంది. ముఖ్యంగా బీసీ కులగణన తర్వాత ఆ పార్టీలోని బీసీ నేతలు కొందరు బాహటంగానే రేవంత్ సర్కార్ పై నిప్పులు చెరగడం, పార్టీలో సీనియర్ నేతలయిన జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్ వంటి వారి అసంతృప్త రాగాలు హస్తం పార్టీలో వినిపించాయి. ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణ మాదిగ రేవంత్ సర్కార్ పై తమ రిజర్వేషన్ల శాతం తగ్గించాయన్న వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారి తీశాయి. మరో వైపు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన గులాబీ ఎమ్మెల్యేలు అంసతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , కోనేరు కోనప్ప, దానం నాగేందర్ వంటి వాళ్లు ప్రభుత్వ తీరును , హస్తం పార్టీ నేతల తీరును బహిరంగంగానే తప్పుపట్టిన పరిస్థితి. మరో వైపు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసు సుప్రింకోర్టులో ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు చేజారితే అప్పుడు ప్రతిపక్ష పార్టీలయిన బీజేపీ, బీఆర్ఎస్ లకు కాంగ్రెస్ సర్కార్ ను కూల్చడం అంత పెద్ద విషయం కాదు. నలుగురైదుగురు అసంతృప్త హస్తం ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తే కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం. అయితే ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ అంత సాహసం చేసే పరిస్థితుల్లో లేదు. మరో వైపు కాంగ్రెస్ కు ప్రధాన శత్రువయిన బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసిన చరిత్ర బీజేపీకి ఉంది. తెలంగాణలోఆ పరిస్థిత రాదన్న గ్యారంటీ ఏం లేదు. అయితే ఇలాంటి రాజకీయ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. మోదీని ప్రసన్నం చేసుకునేందుకే రేవంత్ ఢిల్లీ పర్యటన సాగిందని ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు.ప్రధాని మోదీని కలిసేందుకు మరో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, అధికార బృందం వెళ్లినా సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖి చర్చ జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఒంటరిగా ఏం మాట్లాడుకున్నారన్న చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో సాగుతోంది. సహజంగా రాష్ట్ర సమస్యలపైనే అయితే మరో మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్, ఇతర అధికారులు కూడా సమావేశంలో ఉంటారని, కాని సీఎం ఒక్కడే కలవడం ఏంటన్న ప్రశ్నలు వేస్తున్నాయి ప్రతిపక్ష పార్టీ నేతలు. ఇది కేవలం రాజకీయ సమావేశమేనని, మోదీని కలిసి రాజకీయ విషయాలు చర్చించడానికే రాష్ట్ర సమస్యలను సాకుగా తీసుకుని కలిశారన్న అనుమానాలను అటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు లేవదీస్తున్నారు.ప్రధాని మోదీ డైరెక్షన్ లోనే రేవంత్ సర్కార్ సాగుతుందని ఆ పార్టీ సీనియర్ నేత కవిత సైతం కామెంట్ చేయడం విశేషం. రాజకీయాల్లో ప్రతీ పరిణామం కీలకమే. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు కాకతాళీయంగా రేవంత్ సర్కార్ ను డిఫెన్స్ లోకి నెట్టడానికే ఆరు నెలల్లో కూలిపోతుందని చెప్పారా... లేక అలాంటి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయా అంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**




తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండిక్యూడా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుదు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భాగమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్మకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు,



ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా ఒకటేమిటి వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు ఈజీగా దొరుకుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండం కూడా మరో హైలెట్ గా చెప్పవచ్చు.సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. కానీ మట్టి పాత్రల విషయంలో అలా కాదు. అదుబాటు ధరలలోనే మట్టి పాత్రలు దొరికేస్తున్నాయి. ఈ పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని మరోవైపు పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు.ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుంది. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి మరుసటి రోజూ తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుందని నాన్ ప్రియులు చెబుతున్నారు. మట్టి పాత్రల్లో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది. ఇలా జాగ్రత్తగా వాడితే మట్టిన మంచిన ఆరోగ్యం లేదు.అందుకే నెమ్మదిగా మట్టి పాత్రలకు అలవాటు పడుతున్నారు ప్రజలు. అవగాహనా పెరగడంతో రోజురోజుకూ వీటి వాడకం పెరుగుతోంది.

# ఎమ్మెల్సీ సీటు కోసం... పోటా పోటీ...

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చేసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఇప్పుడు ఖాళీ అవుతున్నాయి. అయినా ఇప్పుడున్న సంఖ్య ప్రకారం బిఆర్ఎస్ పార్టీకి వచ్చేది ఒక ఎమ్మెల్సీ స్థానం మాత్రమే. ప్రతిపక్ష పార్టీకి పదవులు రావడం చాలా రేర్. అలాంటప్పుడు వచ్చిన అవకాశాల్ని పట్టుకోవాలని పార్టీలో ప్రతి నేత ఆలోచిస్తారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలోనూ అదే జరుగుతోంది. 38 మంది గెలిచినా.. పదిమంది కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో 28 మంది ఎమ్మెల్యేలు ప్రస్తుతం పార్టీలో ఉన్నారు. ఈ లెక్క ప్రకారం ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ గెలుచుకునే అవకాశం స్పష్టంగా ఉంది. ఖాళీ అవుతున్న నలుగురు మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కేసీఆర్ అనుచరుడు సుభాష్ రెడ్డి, కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎగె మల్లేశం. సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ ఇద్దరు తమకు మరోసారి అవకాశం ఇస్తారని గట్టిగా నమ్ముతున్నారు.ఇక పార్టీలో గతంలో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చిన గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండి ప్రభుత్వ మారాక ఎమ్మెల్సీ రాని దాసోజు శ్రవణ్ కూడా ఈ అవకాశాన్ని ఆశిస్తున్నారు. ఎన్నికల తర్వాత పార్టీలో చేరి ఇప్పుడు పార్టీలో కీలకంగా ఉన్న మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పోటీలో ఉన్నారు.ఇక దీంతో పాటు మాజీ మంత్రులు, మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన ఎమ్మెల్సీలు ఇదే సీటు కోసం ఆశలు పెట్టుకున్నారు. మరో ఆసక్తికర విషయమేంటంటే మొన్న తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేసీఆర్ పిలిచి మరీ సీనియర్ జర్నలిస్టు తంకశాల అశోక్‌ను పక్కన కూర్చోబెట్టుకున్నారు. దీంతో పార్టీలో ఆయన పేరు కూడా వినిపిస్తుంది. అయితే వీటన్నిటికంటే కొద్దిరోజుల క్రితమే సత్యవతి రాథోడ్‌కు కౌన్సిల్‌లో పార్టీ విప్ పదవిని కట్టబెట్టారు కేసీఆర్. దీంతో మరోసారి సత్యవతి రాథోడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తారని గట్టిగా టాక్ వినిపిస్తుంది. ఎమ్మెల్సీ పదవి ముగుస్తుండటంగా ఇప్పుడు విప్ పదవి ఇవ్వడం అందుకు సంకేతంగా అనుకుంటున్నారు. మొత్తంగా ఒక్క ఎమ్మెల్సీ పదవి కోసం టిఆర్ఎస్ పార్టీలో 30 మంది దాకా పోటీ పడడం కనిపిస్తుంది.

# మీనాక్షి, రూటే... సపరేట్



**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. ఆమె సింప్లిసిటీ, స్ట్రిక్ట్ గా ఉండే తత్వం గాంధీభవన్ లీడర్లను ఆశ్చర్యపడేలా చేస్తుంది. గతంలో ఎన్నడూ ఇలాంటి నేతను చూడలేదే అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ పార్టీ ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారు విమానాల్లో రాకపోకలు, స్టార్ హోటల్స్ లో బస. వారు హైదరాబాద్ వచ్చారంటే లక్షల్లోనే ఖర్చయ్యేది. రోజుకు కొన్ని లక్షలు పార్టీ ఖర్చు చేయాల్సి వచ్చేది. కానీ మీనాక్షి నటరాజన్ తొలిసారి హైదరాబాద్ కు వచ్చినప్పుడు ఆమె వ్యవహరించిన తీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి వారితో మాట్లాడాలన్నా, పైరవీలు చేయాలన్నా, ఫిర్యాదు చేయాలన్నా భయమేనన్నట్లుగా ఆమె వ్యవహరించిన తీరు అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఉన్నత విద్య చదివి... మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైపు చూశారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు.. ఇక మీనాక్షి నటరాజన్ ఈరోజు హైదరాబాద్ కు రైలులోనే వచ్చారు. తన బ్యాగ్ ను తానే మోసుకుంటూ వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆమె సామగ్రిని తీసుకునే ప్రయత్నం చేసినా సున్నితంగా వారించారు. తనకు స్వాగతం పలకడానికి ఎవరూ రావాల్సిన అవసరం లేదని ఆమె చెప్పడంతో పాటు కాచిగూడ రైల్వే స్టేషన్ లో దిగిన మీనాక్షి నటరాజన్ కు కేవలం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరోఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే స్వాగతం పలికారు. ఎటువంటి హడావిడి లేకుండా ఆమె స్టార్ హోటల్ లో బస చేయకుండా సింపుల్ గా గెస్ట్ హౌస్ లోనే ఆమె బసచేశారు. తనకు కేటాయించిన వాహనంలోనే ఆమె గాంధీభవన్ కు చేరుకుని టీపీసీసీ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు.. తన రాక సందర్భంగా ఎలాంటి హంగు, ఆర్భాటాలు చేయవద్దని మీనాక్షి నటరాజన్ ముందుగానే సూచించారు. తన పేరిట ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని ముందుగానే నేతలను హెచ్చరించారు. అలాంటివి తనకు చిరాకు అని మొహంమీదనే చెప్పిన మీనాక్షి నటరాజన్ అంతే సింపుల్ గా ఆమె గాంధీభవన్ కుచేరుకున్నారు. కాంగ్రెస్ లో ఏమాత్రం బలహీనత కనిపించినా వెంటనే క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నించక మానరు. రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ మీద నమ్మకంతోనే ఇక్కడు పంపారు. ఇక్కడ పార్టీని సెట్ చేయడానికి, ప్రభుత్వంలో జరుగుతున్న తప్పొప్పులను ఎప్పటికప్పుడు టెన్ జన్ పథ్ కు అందించడానికే మీనాక్షి నటరాజన్ వచ్చినట్లు కనపడుతుంది.అందుకే కాంగ్రెస్ నేతలు మీనాక్షి నటరాజన్ ముందు ఏ మాత్రం తోక జాడించినా వెంటనే కట్ చేస్తారని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.

# రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు

- **శాంతియుత తెలంగాణలో ఒక్కసారిగా దాడులు : హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి1( వెలుతురు):**

ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.

# ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపు మీదే

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ చూసినా, ఇద్దరూ అంతకన్నా ఎక్కువ మంది కలిసినా చోటా ఈ టాపిక్ రావడం లేదంటే ఆశ్చర్యమే. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల నమోదు ప్రారంభం నుండి ఇప్పటి వరకు అన్నీ వర్గాల్లో ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన అంశం గా నిలిచింది. ఒకవైపు నమోదు చేసుకుంటూ మరోవైపు పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసుకుంటూ ఒకరు ముందుకు సాగుతుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు చేతులు కట్టుకొని, వచ్చిన తరువాత పార్టీ టికెట్ ప్రయత్నంలో కొంత మంది దృష్టి సారించటం వల్ల సమయానికి ప్రచారం చేయలేక వెనుకబడిపోయారు. ఈ విషయం లో నమోదు ప్రక్రియ, పరిచయ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో పది అడుగులు ముందున్న ఆల్ఫోర్స్ నరేందర రెడ్డికి ప్రభుత్వంలో ఉన్న పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన బలం పదింతలయ్యింది. ఆ పార్టీ టికెట్ ఆశించి, బంగపడ్డ మరో అభ్యర్థి కొత్తదారులు వెతుకుతూ, చివరికు బి.ఎస్.పి మద్దతుతో పోటీలో నిలిచాడు.మరోవైపు బి.జె.పి. ఎలాగైనా ఎంఎల్‌సి స్తానాన్ని కైవసం చేసుకోవాలనే ప్రయత్నంలో పోటీలో గట్టిగా నిలిచింధి. బీఆర్ఎస్. పార్టీ మాత్రమే పోటీలో అభ్యర్తులను పెట్టలేదు. ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసిన వాళ్ళు పార్టీ టిక్కెట్ రాకపోవడమే వేరే పార్టీ నుంచీ పోటి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో టి.ఆర్.ఎస్. క్యాడర్ ఈ ఎన్నికల్లో ఎవరివైపు ప్రచారం చేయాలో తేల్చుకోలేక అగమ్య గోచారంలో పడ్డారు. కకావికలమైన పార్టీ క్యాడర్ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తికి లోనయ్యరు. ఒకవైపు ఎన్నికల యుద్ధం జరుగుతుండగా చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అన్నీ అనుకూలంగా మారాయి. బలమైనా అభ్యర్తీగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్ధిని ఈవిధంగా ఎదురుకోవాలో తెలియక సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యతిరేకతను కలుగచేసేందుకు చెసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ఎవరికి వారే క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగడం, వ్యుహాత్మకంగా ప్రత్యర్థుల ను ఎదుర్కోవడంలో వేసిన పాచిక లాతో పూర్థిగా విజయ సూచిక ఒకవైపు తూగింది. దీనికీ తోడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడంతో పార్టీలో జోష్ పెంచింది. పోలింగ్ కు ముందు కూడా ఈవిధంగా వ్యవహారించాలనే విషయం లో పార్టీ క్యాదర్ కు సలహాలు ఇది కూడా చివరి వరకు అప్రమతంగా ఉండెల చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో విజయం ఎవరిని వరిస్తుందనేది తెలిపోనున్నా.. అభ్యర్తులందరూ మాత్రమే గెలుపు మాదే అని గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

# జగన్‌పై కోర్టుకు విజయమ్మ...

**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**



వైఎస్ జగన్మోహన్ రెడ్డికిమరో షాక్ తగిలింది. రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వ్యవహారంలో మరో భారీ ట్విస్ట్. పల్నాడు జిల్లాలోని వివాదాస్పద సరస్వతీ పవర్ వాటాలకు సంబంధించి గతంలో వైయస్ జగన్ హైదరాబాదులోని జాతీయ కంపెనీల లా ట్రిబ్యునల్ లో దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించిన తల్లి వైయస్ విజయమ్మ తాజాగా షాక్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన భార్య భారతికి ఇది ఇబ్బందికరమే. ఈ వివాదంలో షర్మిలకు ఊరట దక్కే విధంగా విజయమ్మ కోర్టులో తన అభిప్రాయాన్ని చెప్పేశారు. షర్మిలకు ఇది ఉపశమనం కలిగించే విషయం.తాజాగా జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తన అభిప్రాయాన్ని చెప్పారు విజయమ్మ సరస్వతీ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల కొనుగోలు, గిఫ్ట్ డిడ్ ద్వారా వచ్చిన వాటాలన్నీ గతంలో తన పేరు పైనే బదలాయించినట్లు విజయమ్మ కోర్టుకు తెలిపారు. అందుకే సరస్వతీ పవర్ వాటాలపై ఉన్న అన్ని హక్కులు తనకే ఉన్నాయని చెప్పుకొచ్చారు. 99.75% వాటాలు తన పేరుతోనే ఉన్నాయని.. జగన్ తో పాటు భారతీయులకు వాటాలు లేవని తేల్చి చెప్పేశారు. దీంతో ఇది జగన్మోహన్ రెడ్డికి షాప్ ఇచ్చే అంశమే. తన కుమార్తె షర్మిల తో ఉన్న రాజకీయ వివాదాల కారణంగానే అన్యాయంగా తల్లినైన తనను కోర్టులో నిలబెట్టారని విజయమ్మ వాపోయారు. వాటాల బదలాయింపు అక్రమం అంటూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే పిటిషన్లు కొట్టేసి.. తప్పుడు మార్గంలో ఆలోచించిన వారికి భారీ పెనాల్టీ విధించాలని కోర్టుకు విజయం కోరడం విశేషం.2021లో సరస్వతీ పవర్ లోని 46.71 లక్షల వాటాలను సండూర్ కంపెనీ, 71.50 లక్షల వాటాలను క్లాసిక్ రియాలిటీ కలిపి మొత్తం.. 1.21 కోట్ల వాటాలను తనకు విక్రయించిన విషయాన్ని గుర్తు చేశారు విజయమ్మ. అలాగే జగన్ 74.26 లక్షల వాటాలు, భారతి 40.50 లక్షల వాటాలు తనకు గిఫ్ట్ డిడ్ కింద బదిలీ చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. దీని ప్రకారం గ తేదాది 14న తనకు వాటాలు బదిలీ అయ్యాయని చెప్పారు. దీనిని సరస్వతి పవర్ బోర్డ్ కూడా ఆమోదించి తనను సభ్యురాలిని చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కాబట్టి కంపెనీలో 99.75% వాటా ఉన్న తనను కుటుంబ కారణాలతో ప్రశ్నించడం కుదరదని కోర్టు ముందు తేల్చి చెప్పారు.కుమారుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో విజయమ్మ రాజీ పడినట్లు వార్తలు వచ్చాయి. పిల్లలిద్దరి మధ్య సర్దుబాటు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు కూడా ప్రచారం నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయమ్మ తిరిగి యాక్టివ్ అవుతారని కూడా టాక్ నడిచింది. కానీ ఆమె కోర్టును సంప్రదించడంతో అటువంటిదంతా ప్రచారం అని తేలిపోయింది. కుమార్తె షర్మిల వైపే నని స్పష్టత వచ్చింది.

# ఎయిర్ పోర్టు పనులు పరుగులు




**వరంగల్, మార్చి 1, ( వెలుతురు)**

వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే చాలు... పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసింది. ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సూచనల మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు అధికారులు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభఇంచారు. మామూనూరులో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్ ఉంది. తొలి దశలో చిన్న విమానాల రాకపోకలకు వీలుగా 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. అదు కోసం రూ. 205 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మరో 6 చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఆ ఆరు ప్రాంతాలను ఏఏఐ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై సుముఖత వ్యక్తం చేస్తూ.. ఇటీవల ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ మేరకు తొలి దశలో వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... ఏఏఐ అధికారులతో కొద్ది నెలలుగా సంప్రదింపులు జరుపుతోంది. తాము సూచించిన అదనపు భూమిని కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలను మొదలు పెడతామని ఇప్పటికే లేఖలు రాశారు. ఇప్పుడు భూసేకరణ చివరి దశకు రావడంతో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా మామునూరులో హైదరాబాద్ చివరి నిజాం 706 ఎకరాల విస్తీర్ణంలో ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. 1930లో భారత్ – చైనా యుద్ధ సమయంలో ప్రభుత్వ విమానాల హ్యాంగర్ గా దీన్ని వినియోగించారు. అప్పట్లో అతిపెద్ద రన్ వేగా గా కూడా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది. ప్రస్తుతం దీనికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరిసతున్నారు. విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమి మినహా మొత్తం కేంద్రమే భరిస్తుంది.శ్రీకాకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవతా తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల పనులు జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో .. తెలంగాణలో వయబులిటి ఉన్న ఎయిర్ పోర్టులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టుకు మంచి డిమాండ్ ఉంటుందన్న అంచనాకు రావడంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## డిసెంబర్ నాటికి పూర్తి

తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు చోట్ల విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. తెలంగాణలో మాత్రం ఒక్కటే విమానాశ్రయం ఉంది. దీంతో తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో నాలుగు కొత్త ఎయిర్?పోర్టులు నిర్మించాలని ప్రతిపాదించి కేంద్రానికి పంపింది. ఇందులో వరంగల్ మామూనూరు ఎయిర్‌పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది.బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్‌పై కేంద్ర విమానాయనశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం సంతకం చేశారు. మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మొత్తం 949.14 ఎకరాల భూమి అవసరం కాగా.. ఇప్పటికే 696.14 ఎకరాల భూమి సేకరించారు. మరో 253 ఎకరాలు కావాలని ఏఏఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆ భూమిని సేకరించే ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా సాగుతోంది.మామునూరు బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఈ ఏడాది డిసెంబరులోగా విమానాలు నడిపించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో టెర్మినల్ నిర్మాణానికి ఈ నెలలోనే డిజైన్లు తయారు చేయనున్నారు. అనందరం టెండర్లు పిలవాలని యోచిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తొలిదశ పనులు పూర్తిచేసి రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు.. దక్షిణాదిలోని ప్రముఖ ప్రాంతాలకు విమానాలు నడిపించాలని టార్గెట్ పెట్టుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇటీవల జిల్లా ఇంఛార్జ్ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ఎయిర్‌పోర్టు పనుల పురోగతిపై పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపైనా ఏఏఐతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నల్గొండ ప్రజలకు ఎయిర్ కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

- **11వ తేదీన ముగియనున్న ఉత్సవాలు**

**యాదగిరిగుట్ట,మార్చి1( వెలుతురు):**




యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్థీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాందూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వరకు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

# వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# నా ట్విటర్ ఖాతా హ్యాక్ అయింది - శ్రేయాఘోషల్




ఇండియన్ స్టార్ ప్లే బ్యాక్ సింగర్ శ్రేయా ఘోషల్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. నా ప్రియమైనా స్నేహితులకు అభిమానులకు ఒక విజ్ఞప్తి. నా ట్విట్టర్ / ఎక్స్ ఖాతా ఫిబ్రవరి 13 నుంచి హ్యాక్ అయింది. ఈ విషయంలో ఎక్స్ టీమ్‌ను సంప్రదించేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. కానీ కొన్ని కొన్ని ఆటో జనరేటెడ్ స్పందనల తప్ప మరేమీ రాలేదు. ఇప్పటికీ ఖాతా నా ఆధీనంలోకి రాలేదు. దయచేసి నా ఖాతా నుంచి వచ్చే ఏ లింక్‌పై క్లిక్ చేయవద్దు అలాగే ఏ పోస్ట్‌ని నమ్మవద్దు. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే.. నేనే వ్యక్తిగతంగా వీడియో ద్వారా మీకు అప్‌డేట్ చేస్తానంటూ శ్రేయా ఘోషల్ చెప్పుకోచ్చింది.

# ప్రత్యేక పాత్రలతో అలరిస్తున్న సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్‌ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళు ౣ ఫిదా అయ్యారు. తాజాగా సుప్రీతా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొట్టింది ఈ చిన్నది. పింక్ కలర్ డ్రస్‌లో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్యూట్ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.






# కన్నప్ప నుంచి మరో టీజర్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక టీజర్ చివరిలో రుద్రుడిగా ప్రభాస్ లుక్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

# క్రేజీ పిక్స్‌తో మతిపోగొడుతున్న సీరత్‌కపూర్



రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది క్రేజీ బ్యూటీ సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత మరో సినిమాలో కనిపించలేదు. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటేస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

# కీరవాణి లైవ్ కన్సర్ట్ కోసం ఎదురుచూస్తున్నా : రాజమౌళి

ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి లైవ్ కన్సర్ట్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'నా టూర్ ఎం.ఎం.కె' పేరిట ఈ కన్సర్ట్ చేయనుండగా.. మార్చి 22న సాయంత్రం 7గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. అయితే ఈ వేడుకను సక్సెస్ చేయాలని కోరుతూ ఆయన తమ్ముడు దిగ్గజ



దర్శకుడు రాజమౌళి ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో అభిమానుల నుంచి సపోర్ట్‌ను కోరారు. మార్చి 22 కోసం నేను చాలా ఆతృతగా ఎదురుచూ స్తున్నాను. ఎందుకంటే ఆరోజు అన్నయ్య ఎం.ఎం. కీరవాణి కన్సర్ట్ ఉంది. ఈ కన్సర్ట్‌లో నా సినిమాలోని పాటలతో పాటు ఆయన సంగీతం అందించిన పాటలను పాడనున్నారు. నా డిమాండ్ ఏంటి అంటే ఆయన ఒ.ఎస్.టి (ఒరిజినల్ సౌండ్ ట్రాక్)లూ ఉండాలనేది నా డిమాండ్. ఎందుకంటే ఆయన రీ రికార్డింగ్ అద్భుతంగా ఉంటుంది. ఆయన పాటలు ఎంత ఫేమసో అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లు కూడా అంతే ఫేమస్. ఆ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లను, ఒ.ఎస్.టి లను లైవ్‌లో ప్లే చేయాలని కోరుకుంటున్నా అంటూ రాజమౌళి చెప్పుకోచ్చాడు.

# రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు

- మందకృష్ణమాదిగ

**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**



ఇప్పటి వరకు జనాభా ప్రతిపాదన కాకుండా ఎస్సీలో మాలలే ఎక్కువ రిజర్వేషన్ ఫలాలు అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులా లను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజులపాటు కాచిగూడ-నిజామాబాద్ డెమో రైళ్లు రద్దు



**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**

కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి-విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. శ నివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెసలో, ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

# ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడి చేయడమా..?


- బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి1( వెలుతురు):**

ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# కృష్ణమ్మ చుట్టూ అన్నీ రాజకీయ రభసలే..!



**హైదరాబాద్, మార్చి 1, ( వెలుతురు)**

కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. ప్రాజెక్టులు తక్కువ. అందుకే జల వివాదాలూ తక్కువే. గోదావరి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పెద్దగా నీళ్ల పంచాయతీ లేనే లేదు. కానీ.. కృష్ణానదితోనే వచ్చింది గొడవంతా. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. కృష్ణవేణి చెంత రాజకీయ మంటలు మాత్రం చల్లారలేదు. నీటి జాడ లేక బావులన్నీ ఎండమావులౌతుంటే బతుకులన్నీ ఎండిపోతుంటే.. వేసవి సీజన్ ముంచుకొచ్చి నడినెత్తిన కూర్చుంటాననటుంటే.. సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి రెండు తెలుగు ప్రభుత్వాలు.రెండురాష్ట్రాల మీదుగా సాగుతున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక.. తెలుగురాష్ట్రాల మధ్య నిప్పులు కురుస్తూనే ఉన్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకులు సడలిపోకుండా అతి జాగ్రత్తపడుతూ.. చివరాఖరికి సమస్యను సమస్యగానే ఉంచేశారు. తెలంగాణ గడ్డ మీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే టెన్షన్లు. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.. ఎందుకు? ఒక్కో 'వాటర్ ఇయర్'లో 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున క్రిష్ణనీళ్లను ఏపీ-తెలంగాణ రాష్ట్రాలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. కాకపోతే.. ఈ డీల్ మాకు ఓకే కాదంటూ తెలంగాణ రాష్ట్రం పేచీ పెడుతూ రావడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అప్పట్లో ఒక్క సంవత్సరం కోసం రాసుకున్న తాత్కాలిక డీల్ అది.. నిజానికి 71:29 దామాషాలో నీటి వాటాలు కేటాయించాలని వాదిస్తోంది తెలంగాణ. కనీసం ఫిఫ్టీ-ఫిఫ్టీ నిష్పత్తిలో క్రిష్ణమ్మ నీళ్లను పంచాల్సిందే అని మొండికేస్తోంది తెలంగాణ.ఇటీవల నెలరోజుల గ్యాప్‌లో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కిరాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలు. అఖిలపక్షం వేసుకుందాం.. ఢిల్లీకి బండి కట్టుకుందాం.. కేఆర్ఎంబీతో కొట్లాడదాం.. అవసరమైతే మోదీ ఇంటి దగ్గరే సిట్టింగేద్దాం.. అని అపోజిషన్ పార్టీ ఎక్కితొక్కేస్తుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది రేవంత్ సర్కార్. అటు.. ఏపీ చాటుమాటుగా లెక్కకు మించి నీళ్లను వాడుకుంటోందనేది తెలంగాణ మోపుతున్న మరో అభియోగం. చంద్రబాబు ప్రభుత్వం నీళ్లను తరలించుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఫిడేల్ వాయిస్తున్నారంటూ సెటైర్ల తాకిడిని పెంచింది గులాబీ దండు.కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వినిపించాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా కార్నర్ అవుతోంది. కానీ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలాడుతున్నాయని, క్రిష్ణమ్మ నీళ్లను అప్పనంగా ఏపీకి సమర్పించారని రివర్స్‌లో కొడుతోంది కమలం పార్టీ. మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు మేస్టారూ.. అంటూ వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది ఏపీ సర్కార్.రెండు రాష్ట్రాల మధ్య ఇలా నీళ్ల లొల్లి పీక్స్‌కి చేరుకున్నా.. కృష్ణా రివర్ బోర్డు పెద్దలు దిక్కులు చూస్తున్నారు. ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకుందామంటూ.. వీళ్లను దేవుడే కాపాడాలి.. అని సణుక్కుంటూ.. ఇప్పటికింతే అని సమావేశాన్ని వాయిదా వేసి చక్కా వెళ్లిపోయారు ఛైర్మన్‌సారు. వీళ్లిద్దరి నీళ్ల కొట్లాటతో ఆయన తలబొప్పి కట్టడం ఇది పధ్నాలుగోసారనుకుంటా..!విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి.. దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు రాసిచ్చి కూర్చుని మాట్లాడుకోండయ్యా అంటే.. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే. దీంతో.. ఏ ఏటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు.తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల కాన్సెప్ట్ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో అసెంబ్లీ వేదికగా సీఎం హోదాలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు.. ఏటా వేసవి సీజన్ రాగానే రెండు రాష్ట్ర ప్రభుత్వాల చెవుల్ని ఇప్పటికీ తూట్లు పొడుస్తున్నాయి.శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు రాష్ట్రాలూ ఇప్పటికీ కయ్యిమాడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ ఫస్ట్‌వీక్‌లో సాగర్ డ్యామ్‌పై హైపర్ టెన్షన్ సీన్లు మర్చిపోదామన్నా మర్చిపోలేం. అట్నుంచి వెయ్యిమంది, ఇట్నుంచి వెయ్యమంది పోలీసుల్నేసుకుని.. ఇరిగేషన్ అధికారులు బాహాబాహీ తలబడ్డ యాక్షన్ సీక్వెన్స్ అది. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. ఒక్కోసారి వైఎస్ఆర్‌ని కూడా సీన్లోకి తీసుకొచ్చి కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నాయి పొలిటికల్ పార్టీలు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ మీటింగులు హీటెక్కాయి. ఏటా వేసవిలో నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు,2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లింది ఏపీ సర్కార్. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది ఏపీ. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు.మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య లడాయి ముదిరింది. పరిష్కారం కోసం రెండు సార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. అది గతం.2014లో ఆంధ్రప్రదేశ్ విడిపోయి.. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జల జగడం 2.0 మొదలైంది. మా రాష్ట్రం సంగతేంటి అని తెలంగాణ నిలదియ్యడంతో.. కొత్తగా గైడ్‌లైన్స్ రాసుకోవాల్సి వచ్చింది. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని ప్రతిపాదించింది విభజన చట్టం.అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. రెండురాష్ట్రాల నదీజలాల చాప్టర్‌లో అది కీలక పరిణామం.ఇలా కొన్ని బలమైన ప్రపోజల్స్ పెట్టారు ఏపీ సీఎం జగన్. వీటన్నిటికంటే ముఖ్యమైనది నీటి వాటాల పంపకం. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించాలన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కయ్యానికి సై అన్నారు కేసీఆర్.కృష్ణా, గోదారి జలాల విషయంలో రెండు రాష్ట్రాలదీ చెరో దారి. ముఖ్యంగా నీటి పంపిణీ మీద కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీలకు పూర్తి అధికారం ఉంటుందని, బోర్డుల అనుమతి లేకుండా ఎవ్వరూ ఏమీ చెయ్యొద్దని కేంద్రప్రభుత్వం సూచించింది. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు.నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని వాదిస్తోంది బీఆర్ఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఏపీ వైఖరి ఎలా ఉండబోతోంది అనేది మెగా సస్పెన్స్. రెండురాష్ట్రాల మధ్య ఈ చిక్కుముడి వీడాలంటే ఇటువంటి సమ్మర్ సీజన్లు ఇంకా ఎన్ని పోవాలో మరి..!

# నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం...

**న్యూఢిల్లీ, మార్చి 1, ( వెలుతురు)**

వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్ట్స్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్ని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం.వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది.2019లో



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com